

బాబు జగ్జీవన్ రావుకు ఘన నివాళి

మహబూబ్ నగర్ : కాంగ్రెస్ పార్టీ దళిత్ విభాగం ఆధ్వర్యంలో గురువారం బాబ్ జగ్జీవన్ రావు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మారుగళ్ల సాయిబాబా గారు భారతదేశం ఉప ప్రధానిగా గొప్ప సేవలు అందించిన మహనీయుడు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రకుమార్ గౌడ్ జిల్లా అధ్యక్షులు మరుగల్ల సాయి బాబా , యూత్ కాంగ్రెస్ జిల్లా జర్నల్ సెక్రెటరీ అబ్దుల్, మీడియా సెల్ సీజే బెనర్, డీసీసీ సిరాజ్, మైనార్టీ రాష్ట్ర నాయకులు పీర్మహమూద్ సాదిక్, జిల్లా సోషల్ మీడియా నాయకులు నాగరాజు, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు బండి మల్లేష్, పట్టణ ఉపాధ్యక్షుడు తహర్, యూత్ కాంగ్రెస్ ఫతేపూర్ నరేష్ గౌడ్, అబ్దుల్ రజాక్, డ్యూటీ పల్లి మురళి , రఘు , రాంచందర్, ఎల్లయ్య, అంజయ్య ,రాములు బచ్చన్న , మల్లేష్, షబ్బీర్, సేవాదళ్ అలీ లక్ష్మీనారాయణ, ఆంజనేయులు పాల్గొన్నారు

నవతెలంగాణ మహబూబ్‌నగర్
1 శుక్రవారం 07 జూలై 2023

మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- బాలానగర్

మండల పరిధిలోని పెద్దయపల్లి గ్రామ పంచాయతి శేరిగుడ. గ్రామానికి చెందిన కుమ్మరి బలమని(55) మృతి చెందింది.. గురువారం. దశదినకర్మ కార్యక్రమానికి శాలివాహన మండల సభ్యులు మృతురలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాలువహన సంఘం జిల్లా కోశాధికారి రవి శేఖర్. ఉపాధ్యక్షుడు వెంకటయ్య. ప్రచార కార్యదర్శి శివ కుమార్. నియోజకవర్గ కోశాధికారి బాలరాజ్.. గౌరవ అధ్యక్షుడు వెంకటయ్య. మండల అధ్యక్షుడు రాజు. ఉపాధ్యక్షుడు రవి. కోశాధికారి శివ. శంకర్ . సతీష్.తదితరులు పాల్గొన్నారు..

పంచాయతీ కార్మికుల సమ్మె ప్రారంభం

- పారిశుద్ధ్య కార్మికుల సమ్మె బాట
- రూ. 26 వేల వేతనం ఇవ్వాలి
- జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో నిరవధిక సమ్మె
- జీపీ ఉద్యోగకార్మికులందరికీ పర్మినెంట్ చేయాలి
- జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలి
- సీఐటీయూ,సీపీఐ(ఎం), ప్రజా సంఘాల నాయకులు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గ్రామ పంచాయితీలలో పని చేసే కార్మికులకు 26 వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే గోపాల్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ,కార్మికుల సంఘాలు జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంలో భాగంగా భూత్పురు మండల కేంద్రం లో గ్రామ పంచాయితీ కార్మికులు సమ్మె చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేష్ గౌడ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఏ. మైబు,జి.నారాయణ పాల్గొన్నారు.

హన్వాడ : తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. గురువారం మండల ఎంపీడీవో కార్యా లయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన హాజరై పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సఫాయి కార్మికులు దళితులు బహుజనులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని అన్నారు పట్టణాల్లో మున్సిపల్ సిబ్బంది గ్రామాలలో గ్రామ పంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారని అన్నారు మీరు పని



చేయకపోతే దుర్గంధం నెలకొని జీవించడానికి వీలు లేకుండా ఉంటుందని అన్నారు అలాంటి దుర్గంధంలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులు భూమి లేక చదువు లేక జీవించడానికి ఏదో ఒక పని అని ప్రభుత్వం ఇచ్చే 8500 రూపాయలకు పని చేస్తున్నారన్నారు. దేశంలో అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు కార్మికులకు 26000 తగ్గకుండా జీతభత్యాలు చెల్లించాలని చెప్పిన నేటికీ ప్రభుత్వాలు ఎలాంటి స్పందన లేదన్నారు. రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఏ లక్ష్మయ్య, సీఐటీయూ నాయకులు టంకర రాములు మండల నాయకులు బాలు నరేష్ పలువురు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలివద్ద జాతీయ రహదారిపై పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలుతమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె విరమించేది లేదని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పలువురు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

గండీడ్ : మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు గురువారం రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం దగ్గర గ్రామపంచాయతీ ఉద్యోగ,కార్మిక సంఘ జేఏసీ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఉద్యోగ వేతన సవరణ, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి, వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు.కార్యక్రమంలో వివిధ గ్రామాల పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను ప్రారంభించి సమ్మెలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్.



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, గ్రామపంచాయతీ కార్మికులు పద్మ, సత్యమ్మ, చిన్నయ్య, వెంకటమ్మ , గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మహబూబ్ నగర్ రూరల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెను ప్రారంభిస్తూ కార్మిక సంఘాల రాష్ట్ర జేఏసీ చైర్మన్ నలవెల్లి కురుమూర్తి, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు అరుణ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్ సమ్మెలోలి వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కరోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ నాయకులు జి రాజ్‌కుమార్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్,ఐఎఫ్టియు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకట రాములు, గ్రామపంచాయతీ కార్మికులు నాగేష్ బాలనాగయ్య చిన్న వెంకటయ్య వెంకటరములు, ఉషనయ్య చెన్నయ్య రమేష్ నాగప్ప నాగేష్ కొండప్ప, జరీనా, కృష్ణయ్య మద్దిలేటి సంతోష సురేఖ తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : గ్రామపంచాయతీ వర్కర్లను ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ గ్రామ పంచా యతీ వర్కర్లు సమ్మె నిర్వహించారు. కార్యక్ర మంలో నరసింహ, జంగయ్య,తిరుపతయ్య, వెంకటేష్, బాల స్వామి, సాయి,మైబు,అచలయ్య, యాదయ్య, వెంకటయ్య మహిళ వర్కర్లు పాల్గొన్నారు.

జడ్చర్ల : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం జడ్చర్ల స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు భారీ కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది అందరికీ పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల నష్టపరిహారం , పెండింగ్ బిల్లులు తక్షణ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51 తీసుకొచ్చి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని ప్రవేశపెట్టింది వివిధ రకాల కేటగిరీలు రద్దుచేసి కలం పట్టిన కారోబార్ బిల్ కలెక్టర్ల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిందిని గుర్తుచేశారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి రామచంద్రయ్య కృష్ణయ్య పకీరయ్య బాలయ్య, నగేష్, భారతమ్మ,కాశమ్మ,రాములమ్మ పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: సమాన పనికి సమాన వేతనం ఉద్యోగాల క్రమబద్ధీకరణ చేయాలంటూ,మల్టీపర్పస్ వర్కర్స్ అనే విధానం రద్దు చేయడం ప్రధాన డిమాండ్లతో రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు.గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శివరాములు మాట్లాడుతూ. గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అంజనేయులు గౌడ్, అధ్యక్షులు సందీప్ చారి,బాలరాజ్, అనంతయ్య, భీమ్ శంకర్, శ్రీనివాస్ చారి, చిన్నయ్య, సత్యమ్మ అరుణ కార్మికులు పాల్గొన్నారు.













పరిశ్రమ చుట్టూ మొక్కలు నాటండి



నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో గంగే మినరల్ ప్రైవేట్ లిమిటెడ్ అదన ప్లాంటు నెలకొల్పు కోవటానికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుండి అనుమతులు తీసుకొని గురువారం లక్ష్మీ మైండ్స్ పక్కన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి మహబూబ్నగర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సీతారామారావు ముఖ్య అతిథిగా హాజరై అభిప్రాయాలను సేకరించారు. కొంతమంది పరిశ్రమ నెలకొల్పితే ఉపాధి దొరుకుతుందని అనుమతులు ఇవ్వాల్సిందిగా కోరారు. మరి కొంతమంది పరిశ్రమ వలన తమ ఇండ్లు మిద్రలు పాస్తున్నాయని బ్లాస్టింగ్ తగ్గించాలని కొంతమంది ప్రసంగించారు .మరి కొంత మంది భారీ వాహనాల వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాహనాల వాహనాల పైన తాల్పల్ తప్పనిసరిగా వేసుకొని పోవాలని ప్రజాభిప్రాయ సేకరణలో అన్నారు. మరి కొంతమంది పరిశ్రమ చుట్టుముట్టు పండ్లతోటలను మొక్కలు నాటాలని కోరారు ఇవన్నీ సేకరించిన అనంతరం అనుమతులు వస్తాయని జాయింట్ కలెక్టర్ అన్నారు. తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కృష్టారావు ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు పరిశ్రమ జనరల్ మేనేజర్ తిరుమల్ రెడ్డి అసిస్టెంట్ మేనేజర్ మణికంఠ తో పాటు సిబ్బంది పరిసర ప్రాంతాల సర్పంచులు పలువురు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవ తెలంగాణ -మహమ్మదాబాద్

మండల పరిధిలోని షేక్ పల్లి,ధర్మాపూర్ గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను గురువారం వికారాబాద్ ఆర్డీఓ విజయకుమారి పరిశీలించారు. ధర్మాపూర్ ఓటర్లు కొంతమందికి షేక్‌పల్లి లో ఓటు వేసేందుకు అవకాశం ఉన్నందున మహమ్మదాబాద్ మండల తహసీల్దార్ ఆంజనేయులు ధర్మాపూర్ ఓటర్లకు సేక్పల్లి వెళ్లి ఓటు వేయాలంటే చాలా దూరం అవుతుందని, ధర్మాపూర్ కు పోలింగ్ కేంద్రం మార్చాలని సిఫారసు చేయడంతో గురువారం ఆమె పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల తాసిల్దార్ జ్యోతి,డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, రెవెన్యూ సిబ్బంది, బిఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ,అభిమన్యు రెడ్డికి ధన్యవాదాలు



నవ తెలంగాణ - రాజాపూర్

రాజపూర్ మండలంలోని కొర్ర తండా గ్రామ సర్పంచ్ అన్యా నాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చుక్కంపేట నుంచి రాఘవపూర్, కొర్ర తండా గ్రామపంచాయతీల మీదుగా బయలుదేరి బాలానగర్ మండల్ గుండేడ్ గ్రామం వరకు దాదాపుగా 8 కిలోమీటర్ల మేరా అభిమన్యు రెడ్డి గారి సహకారంతో గతంలో గుంతలలో మట్టి పోసి లెవెలింగ్ చేయించారు. అయినప్పటికీ అది ఎక్కువ కాలం నిలువలేకపోవడంతో మా గ్రామ ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. అది గ్రహించి స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి అడిగిన వెంటనే అతని సహకారంతో ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి గారి చొరవతో 1.50 మంజూరు చేశారు. వెంబడే రోడ్డు మరమ్మతులు జరిపి వెనువెంటనే బీటీ రోడ్ వేసి ప్రజల సమస్యలను తీర్చినందుకు మా గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి , ఎంపిటిసి అభిమన్యు రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు.

అంతర్జాల సమావేశంలో భీంపల్లి శ్రీకాంత్ పత్రసమర్పణ

నవ తెలంగాణ మహబూబ్ నగర్



పాలమూరు జిల్లాకు చెందిన పరిశోధకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ అంతర్జాతీయ అంతర్జాల సమావేశంలో పత్రసమర్పణ చేశారు. గురువారం కడప జిల్లా కమలా పురంలోని సి.ఎస్.ఎస్.ఆర్. ఎస్.ఆర్. ఆర్.ఎం.డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో "తెలుగు సాహిత్యం - ప్రక్రియా వైవిధ్యం" అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ అంతర్జాల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో భీంపల్లి శ్రీకాంత్ " రెండు దశాబ్దాల నూతన కవితా ప్రక్రియ నానీలు" అనే అంశంపైన పత్రసమర్పణ చేశారు. ఇందులో ఆచార్య ఎన్.గోపి సృష్టించిన నానీల ఆవిర్భావం నుంచి వివరించారు. అలాగే నానీల లక్షణాలు, రాసిన కవులు, వెలువడిన పుస్తకాల గురించి తెలియజేశారు. ఈ సమావేశానికి సభాధ్యక్షత ఆచార్య పి.రమాదేవి వహించారు. ఈ సదస్సులో సదస్సు సంచాలకులు డాక్టర్ పల్లా కృష్ణ, డాక్టర్ ఎం.లక్ష్మయ్య, కరస్పాండెంట్ సి.వి.రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



బాలానగర్ : మండల పరిధి లోని ఉడిత్యాల్ గ్రామానికి చెందిన బోయ అంజమ్మ అనా రోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఇదే గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త శ్రీధర్ గౌడ్ కు ఆవుల నరేందర్ తెలపటంతో వెంటనే వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియలు ఖర్చుల కోసం 5000/ రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో! శ్రీధర్ గౌడ్ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు. బి. నర్సింగ్ రావు. వార్డ్ మెబర్స్. ఆవుల నర్సింలు. పి. జి. లింగం . పొట్లపల్లి. శేఖర్.. యువ నేత ఆవుల నరేందర్ అంబేద్కర్ సంగం అధ్యక్షుడు ఎ. కృష్ణయ్య జైపాల్ .శెంకార్య గౌడ్ . షెర్పొదిన్ . నిస్సర్ . హైమద్ సకలి వెంకటేష్ రామస్వమి, సత్యం, లింగం, మని, నరేష్ పాల్గొన్నారు..

రైతుల పండించే అధిక పంట 'వరి '

- రైతులకు విత్తనాలు అందుబాటులో ఉన్నాయి.
- ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్



మండలంలో రైతుల పండించే పంటలలో వరి ఎక్కువగా పండిస్తారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మెళకువలు పాటించినట్లయితే పంటలు అధిక దిగుబడి సాధించవచ్చునని ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ తెలిపారు.

నవతెలంగాణ -ఆత్మకూరు

నవతెలంగాణ : మండలంలో ఎంత భూమిని పంటలు పండిస్తారు?

వ్యవసాయ అధికారి : మండలంలో దాదాపు 22 వేల ఎకరాలలో పంటలు పండిస్తారు.

నవతెలంగాణ : బోరు ,బావుల ద్వారా ఎంత మేర విస్తీర్ణంలో పంటలు పండిస్తారు?

వ్యవసాయ అధికారి : 3214 ఎకరాలలో పంటలు పండిస్తారు.

నవతెలంగాణ: కాల్వల ద్వారా ఎంత మేర పంటలు పండిస్తారు?

వ్యవసాయ అధికారి : కాలువల ద్వారా 1083 ఎకరాలలో పంటలు పండిస్తారు.

నవతెలంగాణ: చెరువుల కింద ఎంత మేర పంట పండిస్తారు?

వ్యవసాయ అధికారి : చెరువుల కింద దాదాపు 2,250 ఎకరాలలో పంట పండిస్తారు.

నవతెలంగాణ: నీటి పారే ప్రదేశాలు ఎక్కువ ఏ పంటలు పండిస్తారు.?

వ్యవసాయ అధికారి : పంటలలో వరి ఎక్కువగా పండిస్తారు.

నవతెలంగాణ: మెట్ట ప్రాంతాలలో ఎక్కువగా ఏ పంటలు పండిస్తారు?

వ్యవసాయ అధికారి : మెట్ట ప్రాంతాల్లో 3701 ఎకరాలను ఎక్కువగా కంది పప్పు,ఆముదాలు పండిస్తారు.

నవతెలంగాణ: రైతులకు విత్తనాలు అందుబాటులో ఉన్నాయా?

వ్యవసాయ అధికారి : ఆత్మకూరు పట్టణంలో తెలంగాణ రైతు అగ్రి రైతు సేవా కేంద్రాలలో వరి విత్తనాలు సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయి.

నవతెలంగాణ: అధిక దిగుబడులకు రైతులకు మీరు ఇచ్చే సలహా సూచనలు ఏమిటి?

వ్యవసాయ అధికారి : రైతులు తమ యొక్క పంట పొలాలు వేసుకున్న పంటలు గురించి స్థానిక వ్యవసాయ అధికారులు కానీ లేదా వ్యవసాయ విస్తరణ అధికారులు కానీ వాతావరణ పరిస్థితుల అనుకూలంగా పంటలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యవసాయ అధికారులతో ఎప్పటికప్పుడు సలహా సూచనలు పాటించాలి. పంటలు పండిస్తే అధిక దిగుబడి సాధించడానికి అవకాశముంది.

13న తృతీయ ఉర్సే కాజ్మీ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



ప్రముఖ మత గురువు, హైదరాబాద్ కు చెందిన షహజాదే గౌసే ఆజం హజరత్ అల్లమా పీర్ సయ్యద్ షా కాజీమ్ పాషా ఖాద్రి అల్ మూసావి అల్ జిలానీ రహమతుల్లా అలై తృతీయ ఉర్సే వేడుకలు హైదరాబాద్ లోని హుసేని ఆలంలో ఈనెల 13వ తేదీన నిర్వహిస్తున్నట్లు బజ్మే అంజుమనే ఖద్రీయ కాజ్మీయ జిల్లా అధ్యక్షుడు జహంగీర్ పాషా ఖాద్రి తెలిపారు. జిల్లా కేంద్రం వీరన్న పేటలోని ఆమెనా మస్జిద్ ఆవరణలో గురువారం ఉర్సు పోస్టర్లను కొత్త కోటకు చెందిన ఖలీఫా మౌలానా ఆబిద్ హుస్సేన్ , ఖలీఫా మౌలానా ఇఫ్తేకార్ అహ్మద్ ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ పీఠాధిపతి హజరత్ సయ్యద్ షా అలే ముస్తాఫా ఖాద్రి అల్ మారూఫ్ అలీ పాషా ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. 13వ తేదిన సాయంత్రం 5 గంటలకు మూసా ఖాద్రి నివాసం నుంచి దర్గా షరీఫ్ వరకు ఊరేగింపు ఉంటుందని తెలిపారు. సాయంత్రం 7 గంటలకు వైభవంగా గందోత్సవం వేడుకలు ఉంటాయని తెలిపారు. అనంతరం దర్గాలో చాదర్లు, పూలు సమర్పించి ప్రత్యేక ఫాతిహా నిర్వహిస్తారని తెలిపారు. రాత్రి 9గంటలకు జల్సాయే ఫైజానే కాజ్మీయా ధార్మిక సదస్సు ఉంటుందన్నారు. రాత్రి 11 గంటలకు నాతియా ముసాయిరా నిర్వహిస్తున్నట్లు తెలిపారు వేడుకల్లో తెలంగాణతో పాటు దేశంలో ని పలు రాష్ట్రాలకు చెందిన శిష్యులు పాల్గొంటారని తెలిపారు. మహబూబ్ నగర్ నుంచి వెళ్లే వారికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అబ్దుల్ ఖాదర్ దర్గా నుంచి ప్రత్యేక వాహనాలు బయలుదేరుతాయని తెలిపారు. సమావేశంలో వారిస్ పాషా, మీర్ షోయబ్ అలీ, ఇలియాస్ ముజాహిద్ కాజ్మీ, అన్వర్, అఫ్రోజ్, జునైద్, జాఫర్, మోహ్సిన్, జమీల్, ఇబ్రాహీం, ఇమ్రాన్, ఫైజాన్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

11వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

.నవ తెలంగాణ - మహబూబ్ నగర్



న్యాయమైన డిమాండ్ల కోసం స్కూల్ స్వీపర్లు చేస్తున్న నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరింది. గురువారం టిటిడి కళ్యాణ మండపం ముందు జరిగిన దీక్షా శిబిరంలో స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి స్కూల్ స్వీపర్ల సంఘం రాష్ట్ర నాయకులు బాలగౌడ్ డిమాండ్ స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం ఇవ్వాలని 60 సంవత్సరాలు నిండిన ప్రతి స్కూల్ సీపర్లకి రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుటుంబంలో వారసులకు ఎలాంటి షరతులు లేకుండా ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. స్కూల్ స్వీపర్ల కనీస వేతన ఇవ్వకుండా గొడ్డు చాకిరి చేస్తున్నారని చాలీచాలి వేతనంతో పస్తులు ఉండే పరిస్థితి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలోనైనా స్కూల్ స్వీపర్లకి న్యాయం జరుగుతుందని ఎంతో ఆశ పడితే వాటిని తుంగలోకి ప్రయత్నం చేస్తుందని ఆయన విమర్శించారు. స్కూల్ సిపాల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కనీస వేతనం 27 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న స్కూల్ స్లీపర్ల నిరాహార దీక్షలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే వారితో చర్చ జరపాలని వారి సమస్యను పరిష్కరించాలని ఉన్నత విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జోక్యం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వారు విమర్శించారు తెలంగాణ వచ్చిన తర్వాత స్లీపర్లకు ఒక్క రూపాయి కూడా జీతం పెంచినందుకు వారు నష్టపోయింది కాబట్టి వెంటనే స్కూల్ స్లీపర్లను పర్మినెంట్ చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు కోరారు ఈ కార్యక్రమంలో కొత్తకోట శ్రీనివాసులు కల్వకుర్తి రజాక్ వెల్దండ బుచ్చన్న మహబూబ్నగర్ చంద్రాయుడు వనపర్తి శోభారాణి భూత్పూర్ నాగమణి దేవరకద్ర జయమ్మ ఘనపురం అంజిలమ్మ హన్వాడ వెంకటమ్మ పాషా హన్వాడ నాగర్ కర్నూల్ మహబూబ్ అలీ యాదయ్య గౌడ్ బిజినపల్లి వెంకటయ్య గౌడ్ పెద్దకొత్తపల్లి నర్సింహులు కోయిలకొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులపై పోలీసుల జులుం..!

- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట తోపులాట

నవతెలంగాణ- కల్వకుర్తి

రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమం ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు నిధులను రైతుల ఖాతాలలో జమ చేయడంతో పాత అప్పుల పేరుతో బ్యాంకు అధికారులు రైతుల ఖాతాలను ఓల్డ్ లో పెట్టడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ విషయాన్ని గమనించిన పోలీసులు పార్టీ యువజన విభాగం నాయకులను తెల్లవారుజామున నాలుగు గంటలకే అదుపులోకి తీసుకున్నప్పటికీ మీ దగ్గర గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకొని నిరసన వ్యక్తం చేసేందుకు ప్రయత్ని స్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంగా కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని అనంతరం సొంత పై విడుదల



చేశారు. ఈ సమర్భంగా తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్ మాట్లాడుతూ రైతు బంధు పేరుతో రైతుల ఖాతాలలో నగదు జమ చేసినప్పటికీ బ్యాంకర్లు రైతులకు డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ విషయంపై ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు వినతి పత్రం ఇచ్చేందుకు ప్రయత్నిస్తే పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

జూలై 10 వరకు దరఖాస్తుల స్వీకరణ

వనపర్తి : తెలంగాణ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్, హైదరాబాద్‌లో 150 మంది అభ్యర్థులకు జూలై 31 నుంచి 2024 ఏప్రిల్ చివరి వరకు నిర్వహించే యూపీఎస్‌సీ సివిల్స్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ (ప్రిలిమ్స్ కమ్-మెయిన్స్) ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 10వరకు అవకాశం ఉంటుందని జోగుళాంబ గద్వాల జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ టీ. ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన అర్హులైన అభ్యర్థులు బీసీ స్టడీ సర్కిల్ వెబ్ సైట్ www.tsbcstudycircle. cgg.gov.in ద్వారా ఆన్‌లైన్ లో జూలై 10 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం జూలై 16న ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి 100 మందిని ఉచిత కోచింగ్ కోసం సెలెక్ట్ చేస్తారని తెలిపారు. కోచింగ్‌కు ఎంపికైన అభ్యర్థులకు లాడ్జింగ్, బోర్డింగ్, రవాణా ప్రయోజనం కోసం నెలకు ప్రతి విద్యార్థికి రూ.5000/- స్టైఫండ్ చెల్లిస్తారని పేర్కొన్నారు.. రూ.5000/- విలువైన స్టడీ మెటీరియల్ కూడా అందిస్తారని, 31ఏళ్ల కంటే తక్కువ వయస్సు కలిగి గతంలో సివిల్ సర్వీస్ (ప్రిలిమ్స్) పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన 50మంది అభ్యర్థులకు, ఉచిత కోచింగ్లో డైరెక్ట్ అడ్మిషన్ ఇస్తారన్నారు. ఇందుకోసం బీసీ స్టడీ సర్కిల్, ఓయూ సెంటర్, హైదరాబాద్ లో సంబంధిత పత్రాలతో 10లోపు నేరుగా అప్లికేషన్ సమర్పించాలన్నారు. వివరాల కోసం 08546-293022, 99085 60268 నెంబర్లను లేదా మొదటి రైల్వే గేట్ దగ్గరున్న టీటీఎన్ బిల్డింగ్లోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కి కల్వరాళ్ల విద్యార్థి ఎంపిక



వీపనగండ్ల : నిజామాబాదులో 9 ,10 ,11 తేదీల్లో జరగబోయే సబ్ జూనియర్ గర్ల్స్ ఫుట్బాల్ టోర్నమెంట్‌కి మండల పరిధిలోని కల్వ రాల గ్రామంలోని జెడ్పీ హెచ్.ఎస్ ఏడవ తరగతి విద్యార్థి స్వప్న ఎంపికైనట్లు పీఈటీ షబ్బీర్ అహ్మద్ పేర్కొన్నారు. విద్యార్థినికి తుంకుంట సింగిల్ విండో వైస్ చైర్మన్ సరిత రవీందర్ రెడ్డి వెయ్యి రూపాయల విలువగల ఫుట్బాల్‌ను విద్యార్థినికి అందజేశారు. అదేవిధంగా అమ్మాయి బస్ చార్జీల నిమిత్తం పాఠశాల హిందీ ఉపాధ్యాయులు అంజయ్య నాయక్ రూ.500ల నగదు అందజేశారు. విద్యార్థిని ఎంపికవడం పట్ల పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ రమేష్ , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, చంద్రశేఖర్, శివుడు, భాను చందర్, పులేందర్ తదితరులు పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ
- గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో నాయకులు



నవతెలంగాణ - వనపర్తి

మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెకు దిగారు. సమ్మె పిలుపు మేరకు మొదటి రోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టి ఎంపీడీవో సుదర్శన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్మికులు హక్కుల సాధన కోసం సమ్మెలోకి వెళ్లారని, సమ్మె ద్వారా తమ హక్కులను సాధించుకోవాలన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. వారాంతపు సెలవులు అమలు చేయాలని, అక్రమ తొలగింపులు అరికట్టాలన్నారు. అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించాలని, తదితర డిమాండ్ల సాధన కోసం కార్మికులు సమ్మెకు దిగారని తెలిపారు. గ్రామ పంచాయతీ సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రభుత్వం దోబూచులాడుతుందని ఎద్దేవా చేశారు. మురికి కాలువలు, చెత్తా చెదారం వ్యర్థాలను తొలగిస్తూ పరిసరాలను శుభ్రపరుస్తున్న సఫాయి కార్మికులను ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల ఆగ్రహానికి గురికాకముందే సమస్యలు పరిష్కరించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, నాయకులు మద్దిలేటి, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి రామచంద్రయ్య, అధ్యక్షులు శ్రీనివాసులు, గ్రామ పంచాయతీ కార్మికులు రాజు, సతీష్, నారమ్మ, హనుమంతు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


వీపనగండ్లలో..

వీపనగండ్ల : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాల కృష్ణ చారి కోరారు . తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు..గురువారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే సమ్మెలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, సీఐటీయూ మండల నాయ కులు ఆశన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రామన్‌గౌడ్ గ్రామ పంచాయతీ కార్మికులు, వెంకటయ్య కృష్ణారెడ్డి , రాజన్ గౌడ్ , కృష్ణయ్య , నరసింహ , ఈశ్వరమ్మ , రంగమ్మ , రాములమ్మ , సుంకులమ్మ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

ఆత్మకూర్ : ఆత్మకూరు, అమరచింత పట్టణాలలో గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ వర్కర్స్ జేఏసీ సంఘం ఆధ్వర్యంలో గురువారం సమ్మె నిర్వహించారు. ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీహరి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.19 చెల్లించాలని , చాలా కాలం నుంచి పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పీఎఫ్, ప్రమాద బీమా వర్తింపజేయాలని కోరారు. అలాగే అమరచింత పట్టణంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు వివిధ గ్రామ పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టీయూ నాయకులు శ్రీరాజు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఏఐటీయూసీ నాయకులు జిల్లా కోశాధికారి శ్రీ రాజు ,వివిధ గ్రామపంచాయతీ కార్మికులు రైతు సంఘం నాయకులు రాజన్న, సామెల్, గ్రామపంచాయతీ కార్మికులు సురేష్, చెన్నప్ప, నరసింహ, శ్రీను, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలి

కొత్తకోట : గ్రామ పంచాయతీ లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్, ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ అన్నారు. గురువారం సీఐటీయూ అధ్వర్యంలో కొత్తకోట ఎంపీడీఓ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్లకు జీవో 60 ప్రకారం కనీస వేతనం రూ.22 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2011 ప్రకారం గ్రామపంచాయతీ జనాభా ప్రాతిపదికన కార్మికుల సంఖ్య పెంచాలని, జీవో 51ని సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు వేతనాల కోసం ప్రత్యేక గ్రాంటు ఏర్పాటు చేసి ప్రతినెల క్రమంగా అమలు చేయాలని కోరారు. కార్మికునికి ఇన్సూరెన్స్ రూ.5 లక్షలు, ప్రమాద బీమా రూ.10లక్షలు, దహన ఖర్చులకు రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కారోబర్, బిల్‌కలెక్టర్‌కు స్పెషల్ స్టేటస్ కల్పించి గ్రామపంచాయతీ అసిస్టెంట్లుగా నియమించాలని కోరారు. వయసు పైబడిందని సాకుతో తొలగిస్తే ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 3జతలు బట్టలు, చెప్పులు, సబ్బులు, నూనె ఇవ్వాలి అందుకు నగదు రూపంలో అలవెన్స్ కల్పించాలని సూచించారు. పీఎఫ్, ఇఎస్ ఐ ప్రమాద బీమా 5లక్షలు కల్పించి 8గంటలు పని దినాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం, పండగ సెలవులు, జాతీయ సెలవులు కూడా అమలు చేయాలని కోరారు. తమపై రాజకీయ ఒత్తిళ్లు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాజు,సంఘం మండల అధ్యక్షులు కర్రిం,మండల నాయకులు బాలయ్య,రాములు, వాసు, కృష్ణయ్య, శ్యామ్, బాలయ్య, తిరుపతి ,శాంతన్న, శివకృష్ణ, హన్మంత్, బాలరాజు పాల్గొన్నారు.


ఆత్మకూర్‌లో..

ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలి

పెబ్బేరు : ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు డిమాండ్ చేశారు.గురువారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నుంచి సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండల కేంద్రంలో, తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులు నియమించాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకాన్ని ఐదు లక్షల పెంచాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ను రద్దు చేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిచో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చూడ్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికుల పోరాటాలకు సీఐటీయూ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, నాయకులు హనీఫ్, సాయికుమార్, నారాయణ , చెన్నమ్మ , రమణమ్మ ,రాములు, భాగ్యమ్మ , పెబ్బేరు మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పానగల్ : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో, తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెకు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్యా నాయక్ మద్దతు తెలిపి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాన్గల్ మండలం జేఏసీ నాయకులు సూర్యవంశం రాము, సుబ్బయ్య , ఆది స్వామి, సురేష్, భీష్మాచారి, శివ, పెంటయ్య, రాజు, నాగన్న, రంగస్వామి, శివ, నాగమ్మని, నాగశేషమ్మ, యాదగిరి, ఫకీరయ్య కురుమయ్య పాన్గల్ మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.


కొత్తకోటలో..


పెబ్బేరులో..


పాన్‌గల్‌లో..

నేటి ధర్నాను జయప్రదం చేయండి

కొత్తకోట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులు, తదితర రంగాల కార్మికులకు మోటార్ సైకిల్ ఇస్తామన్న హామీని అమలు చేయాలని కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో భవన నిర్మాణం కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ధర్నాలో మేస్త్రీలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 11 గంటలకు మర్రికుంట నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కే వెంకటయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి పీ. కురుమూర్తి, పీ. జనార్ధన్, గొల్ల వెంకటయ్య, నాగరాజు, రవి, కుమ్మరి రాములు, సాయిలు, ఆశన్న, కృష్ణయ్య పాల్గొన్నారు.

స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు



కొత్తకోట : స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో స్కూల్ కౌన్సిల్ ఎన్నికలను నిర్వహించారు. గురువారం పాఠశాలలో స్కూల్ కెప్టెన్, వైస్ కెప్టెన్, డిసిప్లిన్, కల్చరల్, లిటరరీ, హెల్త్ స్పోర్ట్స్ విభాగాల్లో కెప్టెన్ వైస్ కెప్టెన్‌లను ఎన్నిక కోసం స్కూల్ కౌన్సిల్ ఎన్నికలను అసెంబ్లీ ఎన్నికల తరహాలో నిర్వహించారు. ఈ ఎన్నికలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగాపాల్గొని తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు.విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ, ప్రాముఖ్యత, ప్రజాస్వామ్య వ్యవస్థ విశిష్టతపై అవగాహన ఇలాంటి కార్యక్రమాల ద్వారా కలుగజేయ వచ్చునని పాఠశాల ప్రిన్సిపాల్ పీ.మాలతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ బృందం , తదితర సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా ఆర్యవైశ్యులకు స్థానం

వనపర్తి : తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన ముగ్గురికి స్థానం లభించింది. జిల్లాకు చెందిన నాగబంది యాదగిరిని రాష్ట్రకార్యవర్గ సభ్యులుగా స్థానం కల్పించారు. గోనూరు యాదగిరికి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రత్యేక ఆహ్వానితులుగా , మారం బాలకృష్ణకు రాష్ట్ర ఆర్యవైశ్య వర్తక వాణిజ కమిటీ వైస్ చైర్మన్గా నియామక పత్రాలను ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనా రాయణ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పదవులు పొందిన ఆర్యవైశ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో రాష్ట్రస్థాయి ఆర్యవైశ్య మహాసభలో నియమించినందుకు ఆర్యవైశ్యులకు సేవలు అందిస్తామని తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరా వాది లక్ష్మీనారాయణకు రాష్ట్ర విద్యా కమిటీ చైర్మన్ శ్యాంసుందర్కు ఎంపికైన జిల్లా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీ పార్లమెంటరీ కమిటీకి 22 మంది ఎంపిక



వనపర్తి : తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ కమిటీకి నూతనంగా ఎన్నికైన 22 మంది సభ్యుల జాబితాను వనపర్తి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీ.రాములు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు బీ రాములు విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అనేక అభివృద్ధి పనులు చేశారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, బస్సుయాత్ర చేపడతారని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు అచ్చంపేట నియోజకవర్గం ఉమామహేశ్వరంలో ప్రమాణ స్వీకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ గౌస్, తెలుగుదేశం నేతలు మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య యాదవ్, నందిమల్ల రమేష్, ఎండి దస్తగిరి, కొప్పుల రమేష్, జాఫర్, హోటల్ బలరాం, వాహీద్, కొత్తగొల్ల శంకర్, అనిల్ శ్రీపతిరావు రాములు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి కొత్త కళ

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా కట్టలకు రంగులు వేయడం జరుగుతున్నది. దీంతో కాంగ్రెస్ పార్టీకి కొత్త కళ వచ్చింది. గురువారం మండల పరిధిలోని దేవరపల్లి గ్రామంలో అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్ సూచన ప్రకారం దేవరపల్లి గ్రామంలో కాంగ్రెస్ జెండాకు రంగులు వేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు తులసిరాజు, రహమతుల్లా, మాజీ ఉపసర్పంచ్ గంగా, గోవర్దన్ , తిరుపతయ్య, రాజు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు : సర్పంచ్



పెబ్బేరు : మండలంలోని బున్యాదిపురంకు ప్రభుత్వం రూ.1. 33 కోట్లు మంజూరి చేసినట్లు సర్పంచు గోవిందమ్మ, మాజీ సర్పంచు వనంరాములు చెప్పారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఏడాది కిందట సీఎం కేసీఆర్ గద్వాల పర్యటన నిమిత్తం రంగా పురంలో పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి నిధులు ఇవ్వాలని సీఎంను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో కోరగా నిధుల మంజూరుకి అప్పట్లోనే ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంజూరుకు కృషిచేసిన మంత్రి నిరంజన్ రెడ్డికి గ్రామస్తుల తరపున సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మాజీ సర్పంచ్ రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి

- ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి గద్వాల సాయిలీల



వనపర్తి : ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని 5వ జిల్లా సహాయ కార్యదర్శి గద్వాల సాయి లీల డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి మండలం చిట్యాల గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి గద్వాల సాయిలీల ఉపాధి హామీ పనిప్రదేశాన్ని సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాలలో టెంట్లు , మెడికల్ కిట్లు, వాటర్ సప్లై లేదని, కూలీ డబ్బులు సరిగ్గా రావడంలేదని, కూలి డబ్బులు పెండింగ్లో ఉన్నాయన్నారు. అమౌంట్ కొలత ప్రకారం ఇస్తున్నా, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ ద్వారా ఇవ్వడం ద్వారా ఏ అకౌంట్లో పడుతున్నాయో తెలియని పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోయినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ.272ల కూలికి రూ.100 నుంచి 150 రూపాయలు మాత్రమే వస్తుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉపాధి హామీలు నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సర్వేలో గ్రామ పంచయతీ సేకరేటరీ, గోపాల్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పండ్లతోటల పెంపకంపై శిక్షణ



ఆత్మకూర్ : మదనపురం సమీపంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం మామిడి, తదితర పండ్ల తోటల పెంపకం కత్తిరింపులు ,అనే అంశంపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మామిడి, జామ, చిన్ని మొదలగు పండ్ల తోటల పెంప కం, నిర్వహణ అంతర్ పంటల సాగు ,నాటే విధానం సాధారణ పద్ధతిలో అయితే ఎకరాకు 70 చెట్లు నాటడం, సేంద్రియ పద్ధతిలో అయితే, ఎకరాకు 500 చెట్లు నాత వచ్చని , మామిడి సాగు చేయు విధాన పద్ధతుల గురించి ఉద్యానవన శాస్త్రవేత్త సురేష్ కుమార్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ,గద్వాల, నాగర్ కర్నూల్ ,మహబూబ్నగర్, జిల్లాలకు చెందిన 40 మంది రైతు సోదరీ సోదరీమణులు హాజరైనారు .ఈ కార్యక్రమం తిరిగి శనివారం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్ అందజేత



పెబ్బేరు : మండలంలోని ఈర్లదిన్నె గ్రామం ప్రాథమిక పాఠశాలలో ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్‌ను అందజేసినట్లు సర్పంచ్ నక్కల పద్మమ్మ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఉచితంగా దుస్తులను పంపిణీ చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ , పంచాయతీ కార్యదర్శి శ్యామసుందర్ , అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి



ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, కౌన్సిలర్ పోశన్న, తాస్లిమ్ మోషన్, ఎమ్మార్పీఎస్ నాయకులు అజపాగ లక్ష్మణ్, గాలి పంపు శ్రీను, కమిటీ సభ్యులు జానకి రాములు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కర్రే శ్రీను, కిషోర్, దండు శ్రీను ,అనిల్, లింగన్న , కురుమూర్తి ,బుచ్చన్న దళితుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట : మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం దివంగత మాజీ ఉప



ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా అధ్యక్షుడు సుభాష్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, అయ్యన్న, అద్వానీ శ్రీను, ఇజ్రాయిలు, ప్రేమదానం, నెహ్రూ, చంద్రబాబు, కుర్మయ్య, నిక్సన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్, కల్వకుర్తి
నాగర్‌కర్నూల్, జిల్లా
శుక్రవారం 07 జూలై 2023

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

మహనీయుల స్ఫూర్తితో సమాజ సేవకు కృషి చేద్దామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికై, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కే తులసి రామ్ నాయక్, మాజీ ఎంపీపీ పర్వతాలు, టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి ముక్తాల వెంకటేష్, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచాలి : డీఈఓ

నవతెలంగాణ- బిజినేపల్లి



ఉపాధ్యాయులు తమ విద్యార్థుల బలాలు, బలహీనతలను అంచనా వేసి ఉత్తమ అభ్యాసాలను అనుసరిస్తూ మార్గనిర్దేశం చేసి రోల్ మోడల్స్ గా వ్యవహరించాలని డిఇఓ గోవిందరాజులు అన్నారు. గురువారం బిజినపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను డీఈవో గోవిందరాజులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజనం అందుతున్న తీరుపై విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇటీవల అందజేసిన నోట్ పుస్తకాలను పరిశీలించారు.ప్రతి విద్యార్థికి నోట్ పుస్తకాలను అందజేయాలని ఆదేశించారు.తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం మెరుగైన వసతులను కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తుందన్నారు.ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకాన్ని పెంచి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచి నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థులకు దినపత్రికలు పుస్తకాలను చదివే అలవాటు చేయాలన్నారు.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

కోడేరు : ఉరేసుకుని యువకుడు మృతి చెందిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లాలోని కోడేరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై శేఖర్ రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కోడేరు గ్రామానికి చెందిన వట్టెల బాలకృష్ణ (22). యువకుడు గత కొంతకాలంగా బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్నారు. గురువారం ఇంటిలో ఎవరు లేనిసమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

ఫర్టిలైజర్ షాపులను తనిఖీ

బిజినేపల్లి : మండలంలోని ఫర్టిలైజర్ షాపులను మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నీతి రెడ్డి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వారి దుకాణంలో స్టాక్ పట్టికలను రోజువారీగా నమోదు చేయాలని తెలియజేస్తూ డీలర్స్ పిఓఎస్ మోషన్ ధరల విక్రయించాలన్నారు. మల్లికార్జున సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులో ఫర్టిలైజర్ మందులను తీసి మల్టిప్లికేషన్ పరీక్షలకు పంపించారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీలు ఎన్నిక



వంగూరు : మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు మం డలాధ్యక్షులు దేవినేని పండిత్ రావ్ ఆధ్వర్యంలో వంగూరు మండలంలోని పోల్కంపల్లి, ఉల్లంపల్లి, తుమ్మలపల్లి, కొండారెడ్డిపల్లి గ్రామాలలో గ్రామ కమిటీలు, యూత్ కాంగ్రెస్ కమిటీలు,మహిళ కమిటీలు,కిసాన్ సెల్, మైనార్టీ సెల్ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కెవిఎన్ రెడ్డి ఎంపీటీసీ రమేష్ గౌడ్, సర్పంచ్ అల్వాల్ రెడ్డి ఉప సర్పంచ్ వేమారెడ్డి, పాండు రంగారెడ్డి ,హరీష్ రెడ్డి ,నారాయణరెడ్డి, షేర్ ఖాన్ ,మధుకర్ రెడ్డి ,తిరుమలేష్ ,జనార్ధన్ గువ్వ శివ, బద్యా నాయక్ ,మండల నాయకులు,సీనియర్ నాయకులు, యువ జన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్,మైనార్టీ నాయకులు, పాల్గొన్నారు.

' చైల్డ్ హెల్ప్ లైన్ 109 పోస్ట్ భర్తీలలో అవక తవకాలు '

కందనూలు : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వెల్ఫేర్ అధికారికి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పృథ్వీ రాజ్ మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ 109 పోస్ట్ భర్తీలలో అవక తవ కాలు జరిగాయని ఆరోపించారు. విద్యార్థత, కంప్యూటర్ స్కిల్స్, స్థానికత, అనుభవం, ఇంటర్వ్యూ పర్ఫార్మెన్స్, గతంలో పనిచేసిన అనుభవం, రోస్టర్ ఆధారంగా ఇవ్వాల్సిన ఉద్యోగాలను అధికార పార్టీ కనుసన్నుల్లో ఉండే వారికి ఉద్యోగాలు ఇచ్చారని విమర్శించారు. ఈ నియామకాలపై తక్షణమే విచారణ జరిపి అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున్న కలెక్టర్ ఛాంబర్ ఎదుట బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామనిహెచ్చరించారు.కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులుపృథ్వీరాజ్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శికళ్యాణ్, అభ్యర్థులు పాల్గొన్నారు.

ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు పంపిణీ



తెలకపల్లి : తెలంగాణ ప్రభుత్వం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరుపేద మహిళా సంఘం రైతు కుటుంబాలకు తక్కువ ధరలకే అందిస్తున్న కస్టమర్ హైరింగ్ సెంటర్ సిహెచ్సి ట్రాక్టర్ వ్యవసాయ పనిముట్లు వంటి సౌకర్యాలను ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు గురువారం మండల కేంద్రంలో ట్రాక్టర్లు వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో కంటే వంద రూపాయలు తక్కువ ధరకే వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం పేద మహిళల కోసం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.ఎంపీటీసీలు ఆర్ రమేష్ , విజయలక్ష్మి, వార్డు సభ్యులు సాయి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ,కార్యదర్శి అర్చన, కోశాధికారి అమృత, కాశమ్మ ,ప్రభావతి, లలితమ్మ ,భాగ్యలక్ష్మి,ఏపిఎం నిరంజన్ ,సీసీలు నరసింహ,నిరంజన్, ఫర్హాద్. డ్రైవర్ లక్ష్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు

ప్రమాద బీమా కార్డుల పంపిణీ

కోడేరు : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సభ్యత్వ కార్డులను కోడేరు మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వీరపాగ చెన్నకేశవులు మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు ఎవరికైనా ప్రమాదాలు జరిగితే ఈ ప్రమాద బీమా కార్డులను వినియోగించుకోవచ్చని ఈ కార్డుల ద్వారా రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని ఆయన తెలిపారు. ఇట్టి అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పొందినవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు కాంగ్రెస్ రైతు ధర్నా

బల్మూరు : నేడు బ్యాంకుల ముందు రైతు ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు బల్మూర్ మండల కేంద్రం మరియు తుమ్మెనుపెట్ లో యూనియన్ బ్యాంక్ , గ్రామీణ వికాస్ బ్యాంక్ కొండ నాగుల గ్రామీణ వికాస్ బ్యాంక్ ల దగ్గర ఈ ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతు సంఘాలు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

లబ్ధిదారులకు డబల్ బెడ్రూములు ఇవ్వాలి

అచ్చంపేట : పట్టణంలో నిర్మించిన డబల్ బెడ్ రూములను రెవెన్యూ అధికా రులు, మున్సిపల్ శాఖ అధికారులు డ్రా విధానంలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. డ్రా విధానంలో ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే డబల్ బెడ్ రూములు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ కౌన్సిలర్ గౌరీశంకర్ గురువారం డిమాండ్ చేశారు. డ్రా తీసి రెండు నెలలు గడుస్తున్నప్పటికీ పేదలకు డబల్ బెడ్రూములు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. పేదలకు డబుల్ బెడ్ రూములు ఇచ్చేంతవరకు కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని ,అధికారులు వెంటనే డ్రా విధానంలో ఎంపికైన వారికి డబల్ బెడ్రూంలు ఇవ్వాలన్నారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

గ్రామాలల్లో వీధికో బెల్ట్ షాప్..

- మద్యం మత్తులో తూగుతున్న యువత..!
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ సిబ్బంది.
- గ్రామాలలో అధిక ధరలకు మద్యం అమ్మకాలు..

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి మున్సిపాలిటీ తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వీధికో బెల్టు షాపు దర్శనమిస్తున్నాయి దేశ భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన యువత మద్యం మత్తులో తూగుతున్నారు. 15 ఏళ్ల వయసు ఉన్న యువకులు అప్పుడే మద్యం సేవిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో బెల్టు షాపులను కట్టడి చేయాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కల్వకుర్తి మున్సిపాలిటీలో దాదాపు 150 కి పైగా బెల్టు షాపులు ఉన్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో చెప్పకనే తెలుస్తుంది. ప్రతి గ్రామంలో పదికి పైగానే బెల్టు షాపులు ఉన్నాయి. ఉదయం 5 గంటలకే బెల్టు షాపు వద్ద మందుబాబులు బారులు తీరి నిలబడుతున్నారు. కొంతమంది మద్యానికి బానిసలు కావడం వల్ల బెల్ట్ షాపు యజమానులు వారి వద్ద అందిన కాడికి దండుకుంటున్నారు. మద్యం దుకాణంలో ఉండే ధర కంటే ఒక వాటర్ మద్యం బాటిల్ పై 50 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. మండల పరిధిలోని మార్చాల, తర్నికల్, గుండూర్, జిల్లెల్ల తదితర గ్రామాలలో బెల్టు షాపుల వ్యాపారులు మద్యం బాబులను నిలువు దోపిడీకి గురి చేస్తున్నారు. బ్లెండర్స్ ప్రైడ్ ఫుల్ బాటిల్ వద్ద దాదాపు 200 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నట్లు మద్యం బాబులు రాపోతున్నారు. దశలవారీగా మద్యపాన నిషేధం వైపు రాష్ట్రం పరుగులు తీయాల్సి ఉండగా మద్యం పై వచ్చే



ఆదాయం పైనే పాలన సాగించే పరిస్థితులు నేటి ప్రభుత్వాలు తీసుకువచ్చాయి.

-గ్రామాలలో బెల్టు షాపులను నియంత్రించాలి

గ్రామాలలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న బెల్టు షాపులను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. బెల్టు షాపుల వల్ల యువత పెడదారి పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం దుకాణాల వల్ల గ్రామాలలో నేరాల తీవ్రత అధికమవుతుందని మద్యం మత్తులో యువత ఎటువైపు వెళుతున్నారో వారికే అర్థం కావడం లేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి మద్యం దుకాణాలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడుతున్నారు.

డొంక రోడ్డు కబ్జా...?

నవతెలంగాణ - అచ్చంపేట

బీ 100 ఏళ్ల చరిత్ర గల డొంక రోడ్డు కబ్జా అవుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదనీ పలువురు ఆరోపిస్తున్నారు. వివరాల ప్రకారం రంగాపూర్, టంగాపూర్, అచ్చంపేట శివారులో గల 33 ఫీట్ల డొంక రోడ్డు పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్ నుండి... పాత బజార్ గాంధీ విగ్రహం, ఉట్ల కోనేరు, గౌతమి స్కూల్ ముందు నుంచి.. జివిఆర్ ఆదిత్య స్కూల్ వెనుక భాగం నుంచి నేరుగా



బలుమూరు మండలం పోలిశెట్టిపల్లి గ్రామం వరకు ఈ 33 ఫీట్ల రోడ్డు గలదు. పట్టణం విస్తరిస్తుండడంతో పలువురు స్థిరాస్తి వ్యాపారులు కబ్జా చేసి కంచ ఏర్పాటు చేశారు. ఆదర్శ పాఠశాల ముందు, ఈద్గా సమీపంలో 33 ఫీట్ల రోడ్డును కబ్జా చేసి కంచె వేశారు. ఇంత బహిర్గతంగా రోడ్డును కబ్జా చేసి విక్రయిస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు పట్టించు కోకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవు తున్నాయి. కోట్లు విలువచేసే ప్రభుత్వ స్థలాలను కాపాడవలసిన బాధ్యత రెవెన్యూ మున్సిపల్ అధికారుల పైన ఉంది కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల స్థిరాస్తులకు ప్రభుత్వ స్థలాలు వరంగా మారాయి. డొంక రోడ్డు కబ్జా పైన అధికారులు విచారణ చేయాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బల్మూర్ మండలం గోదల్ గ్రామానికి చెందిన మన్నె రాజు తండ్రి మన్నె పర్వతాలుకు రూ. 60,000 ల సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల అభ్యున్నతి, అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, వారికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తూ ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ భూషణ, రిటైర్డ్ మండల విద్యాధికారి రుక్మారెడ్డి, మహమ్మద్ ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో దాదాపు 10 లక్షల రూపా యలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణా నికి మున్సిపల్ చైర్మన్ సత్యం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. స్థానిక కౌన్సిలర్ భోజిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. 22వ వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బాక్సి కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట మండల పరిధిలోని బొమ్మన్ పల్లి గ్రామ సమీపంలో సిద్ధాపూర్ - బొమ్మన్ పల్లి ప్రధాన రహదారిలో రూ.1కోటి 20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బాక్సి కల్వర్టు నిర్మాణానికి ప్రభుత్వ విప్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజులి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పర్వతాలు ముదిరాజ్, సర్పంచ్ బొడ్క నాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

- పంచాయతీ వర్కర్లకు కనీస వేతనం రూ. 26వేల ఇవ్వాలి.
- సమస్యలు పరిష్కరించే వరకు దీక్షలు కొనసాగిస్తాం.
- సీఐటీయూ,జేఏసీ,ప్రజా సంఘాల నాయకులు
- జిల్లా వ్యాప్తంగా మండలకేంద్రాలల్లో దీక్షలు ప్రారంభం

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,751 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వారు కార్మికులకు వెంటనే పీఆర్సీ అమలు చేయాలని, కనీస వేతన 26 వేలు ఇవ్వాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదీల రామయ్య సమ్మె ప్రారంభించారు.గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ దాదాపు తొమ్మిది మాసాల క్రితం తెలంగాణ రాష్ట్రంలో అని రంగాల కార్మికులకు పిఆర్సి వర్తింపజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీ కార్మికులకు మాత్రం పిఆర్సి అమలు చేయకపోవడం కార్మికుల యొక్క కష్టాన్ని కాలరాయడమేనని వారు అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాము, కురుమయ్య కాసిం, ఈసూప్ ,శాంతయ్య ,కృష్ణ, వెంకటరెడ్డి, రాము, నాగయ్య ,తిరుపతయ్య ,ఎల్లయ్య ,కురుమయ్య , కృష్ణయ్య వెంకటయ్య ,అలివేలమ్మ ,దేవేంద్రమ్మ,వెంకటమ్మ ,రామేశ్వరమ్మ పాల్గొన్నారు.

పెంట్ల వెల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సమ్మె చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ , గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు చిట్టెమ్మ శ్రీనివాసులు, కార్మికులు ఈశ్వరమ్మ చెన్నమ్మ, ఈశ్వర్, లక్ష్మి, కాసిం, అలివేల తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్. మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ముందు వివిధ గ్రామ పంచాయతీల కార్మికులు సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు వేమయ్య , కార్మికులు గంగయ్య, నాసరయ్య , శ్రీను , శంకర్, హుస్సేన్ , కిష్టయ్య , మహిళా కార్మికులు ఈశ్వరమ్మ, చంద్రమ్మ, పద్మ లక్ష్మమ్మ, హుస్సేన్, పార్వతమ్మ తదితరులు ఉన్నారు.

కోడేరు : రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) కోడేరు మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో గురువారం నిరవధిక సమ్మెను తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహులు నాయకులకు పూలదండలు వేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ సాయిబాబు మండల అధ్యక్షులు రాములు, ఉపాధ్యక్షులు శేఖర్ ,కోశాధికారి శ్రీను, కాజా, కృష్ణయ్య ,రాజు, కురుమయ్య సుల్తాన్ భాస్కర్,వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

వెల్దండ : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు దీక్షల కొనసాగిస్తామని , గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు మురళి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు.గురువారం వెల్దండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు కార్మికులు చేస్తున్న దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు.

బల్మూరు : గ్రామపంచాయతీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు మండల గ్రామ పంచాయతీ వర్కర్లు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా మండల సీపీఐ(ఎం) నాయకులు శంకర్ నాయక్ సమ్మెను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో [illegible] పాల్గొన్నారు.

తిమ్మాజీపేట : గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి [illegible] ప్రభుత్వాన్ని



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,751 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వారు కార్మికులకు వెంటనే పీఆర్సీ అమలు చేయాలని, కనీస వేతన 26 వేలు ఇవ్వాలి.గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులను సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని చెప్తున్నా ఆచరణలో ప్రభుత్వం ఇవ్వట్లేదని వారు ప్రశ్నించారు. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే పరిష్కారం చేయాలని లేనిచో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెను ఉధృతం చేస్తారని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.



డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెను తిమ్మాజీపేట మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, కోశాధికారి అశోక్, యూనియన్ మండల నాయకులు రమేష్ ,వెంకటయ్య ,సూర్యం ,బాలరాజు, సురేందర్ మల్లికార్జున్ ,కృష్ణయ్య ,రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో తెలంగాణ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 110 మంది గ్రామపంచాయతీ కార్మికులతో సమ్మె ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ ,మండల అధ్యక్షులు ఎండి సైదులు, ప్రధాన కార్యదర్శి లింగస్వామి, సహాయ కార్యదర్శులు రాములు, రామకృష్ణ,పెంటయ్య, ఉపాధ్యక్షులువెంకట లక్ష్మయ్య,పార్వతమ్మ ,రాజు, వెంకటమ్మ, చంద్రమ్మ ,నిరంజన్ ,రాములు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

వంగూరు- చారకొండ : గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి బాలస్వామి, బండపల్లి శివ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వంగూరు, చారకొండ మండల కేంద్రంలో జరిగిన సమ్మెలో పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటుందని విమర్శించారు రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచా యతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మొగులాన్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ నాయకులు శంకర్ జనార్ధన్, అజీమ్ ,మహేష్ ,బాల్ నారాయణ, కృష్ణయ్య, వెంకటయ్య, రామస్వామి, రాఘవేందర్ ,అలివేల, లక్ష్మమ్మ అంకమ్మ, బురాన్, యాదయ్య, కృష్ణయ్య గెలవయ్య, సంతోషి ,సత్తయ్య మల్లయ్య, కృష్ణయ్య , గ్రామాల పంచాయతీ కార్మికులు కారోబార్లు తదితరులు పాల్గొన్నారు.

పదర : గ్రామపంచాయతీలలో పనిచేసున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని [illegible] పదర మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె నిర్వహించారు. [illegible] సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. [illegible]

కార్యక్రమంలో అధ్యక్షులు కొయ్యల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు అంజమ్మ, ప్రధాన కార్యదర్శి రాజయ్య, సైదులు, దశరథం, ఎల్లయ్య, బాలమ్మ , మల్లయ్య, అంజి, మనోహర్, సైదులు, పాల్గొన్నారు.

తాడూర్ : గామ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ అండ్ యూనియన్ ,సీఐటీయూ మండల కమిటీ నాయకులు శివ, నాగమల్లి బాలయ్య ,ఖైరతాన్, బాలస్వామి, రాములు,చంద్రయ్య కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా టెంటు వేసి నిరవధిక సమ్మెను ప్రారంభించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కార్మికుడి కడుపు కాళీ చాలీచాలని వేతనాలతో పూట గడవడమే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో గ్రామపంచాయతీ కార్మికులకు జీతం పెంచాలని పర్మినెంట్ చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లను పంచాయతీ సహాయ కార్యదర్శిగా నియమించాలన్నారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.


కల్వకుర్తి టౌన్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికుల సమ్మె చేస్తున్న నేపథ్యంలో సమ్మెకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్నికల్ సర్పంచ్ పాండు గౌడు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ : కృష్ణా మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ప్రారంహించారు.ఎంపీడీవో కార్యాలయం ముందు గురువారం గ్రామ పంచాయతీ కార్మికులు నిరసన చేశారు.కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుట్టో,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు తాయప్పా,కార్యదర్శి నరేష్,హుసేనప్ప, ఏళ్ళప్ప,వెంకటేష్, శ్రీను, వెంకటేష్ మల్లికార్జున్, శరణప్ప సురేందర్, తిమ్మక్క, మా దేవమ్మ సాబామ్మ హుస్సేనమ్మ పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు గురువారం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో సమ్మె చేశారు. సమ్మెకు సీఐటీయూ జిల్లా సహయ కార్యదర్శి ఎస్ మల్లేష్ మద్దతు తెలిపారు.

పెద్దకొత్తపల్లి: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 12,751 గ్రామపంచాయతీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం దశరథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ పిలుపుమేరకు మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ దగ్గర గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి బాలస్వామి అధ్యక్షతన సమ్మెను చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి బాలస్వామి మరియు మండల ప్రధాన కార్యదర్శి దున్నపోతుల చంద్రయ్య, ఉపాధ్యక్షులుగాజులగణేష్, బెట్టరి రవీందర్, కొల్లే మల్లయ్య, దాదే భాస్కర్, రాముడు, కల్వ కోల్ నరసింహ, రాంబాబుగౌడ్ , రాజు, ఎల్లమ్మ, చేనమ్మ ,గౌరమ్మ, రవి ,రాఘవేందర్, వెంకటయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం దగ్గర తెలంగాణ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె శిబిరాన్ని ఏర్పాటు చేశారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 40 వేల మంది కార్మికులన్నారని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం మల్లేష్, కార్మికులు రాఘవేందర్, బాలస్వామి, మహబూబ్, పరమేష్, ఆశన్న, వెంకటేష్, బాలరాజు, చంద్రమ్మ, సైదమ్మ, దేవేంద్రమ్మ, పాల్గొన్నారు














కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

• జీపీ కార్మికుల సమ్మెలో నాయకులు



నర్వ : నర్వ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో పంచాయతీ కార్మికుల సమ్మె గురువారం మొదటి రోజుకు చేరింది. ఈ సందర్భంగా పంచాయతీ ఉద్యోగులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రామచంద్రి, ఉపాధ్యక్షుడు ముష్టిపల్లి నరసింహులుగౌడ్‌లు డిమాండ్ చేశారు. సమ్మె నిర్వహిస్తామని ప్రభుత్వానికి, అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చిన కూడా ఎలాంటి ఆదేశం రాకపోవడంతోనే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మెకు పూనుకోవడం జరిగిందన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం రూ.18వేలకు తగ్గకుండా వేతనం పెంచా లన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో కోశాధికారి కేశవులు,ఆయా గ్రామాల కార్మికులు నర్సోజి, ఎల్లప్ప, కడపన్న,శ్రీనివాసులు, ఆనందం, జయప్రకాష్, ఆంజనేయులు, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మగనూర్: గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని



సీఐటీయూ ఆధ్వర్యంలో మాగనూర్ మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీఓ ఎంపీడీఓకి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పీ. ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో 50వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. వీరిలో పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు ,పంపు ఆపరేటర్లు , ఎలక్ట్రిషన్లు , డ్రైవర్లు , కారోబార్లు , బిల్ కలెక్టర్లు తదితర కేటగిరీ లలో నైసర్ నర్సరీలు వైకుంఠ ధామం మార్కుల ఆఫీసునిర్వహణలో విధులు నిర్వహి స్తున్నారని పేర్కొన్నారు. గత 20,30 సంవత్సరాలుగా పని చేస్తున్నప్పటికీ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పనిభద్రత, కనీస వేతనాలు , పీఎఫ్ ఈఎస్ఐ, ప్రమాద బీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తయినప్పటికీ పంచాయతీ సిబ్బంది సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోకార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని వాపోయారు. పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అందరికీ సమానంగా వేతనాలు ఇవ్వాలని, వేతనాలకు ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించాలని కొత్తగా నియ మించే వారికి సంబంధించి గ్రామపంచాయతీ తీర్మానం చేయాలన్నారు. మృతి చెందిన కార్మికుని కుటుంబానికి రూ.10 లక్షల రూపాయలు, గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటప్ప, భీమ్రాజ్, సురేష్, మొగులప్ప, రఘు, రాజేంద్ర, నారాయణ,నాగప్పా, మారెప్ప, లక్ష్మి రాజు, తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం



వద్ద నిరవధిక సమ్మె చేపట్టారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి పీ. రామాంజనేయులు మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ నీది కేటాయించి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 ని రద్దు చేయాలని, ప్రతి కార్మికునికి పీఎఫ్, ఈఎస్ఐవర్తింపజేసి, ఐదులక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్ స్పెషల్ స్టేటస్ కల్పించాలని డిమా ండ్ శారు. గ్రామపంచాయతీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూడటం సరైందికాదన్నారు.ఈ సమ్మెలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు, ఎక్లాస్పూర్ బుచ్చన్న, చిత్తనూరు బాలప్ప ,అంజ నేయులు, చెన్నయ్య, నరసింహులు, తిలేరు వెంకటయ్య, మరికల్ కురుమక్క, సరోజ, మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ముదిరాజ్ జర్నలిస్ట్ కమిటీ ఎన్నిక



మక్తల్ : ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడిగా వల్లంపల్లి శివశంకర్, ప్రధాన కార్యదర్శి గా రాజు (మాగనూరు) ఎంపికయ్యారు. గురువారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో మక్తల్ నియోజకవర్గం ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడిగా వల్లంపల్లి శివశంకర్, ప్రధాన కార్యదర్శిగా రాజు (మాగనూరు) ఎంపికయ్యారు. గౌరవాధ్యక్షుడిగా అంజన్ ప్రసాద్, సలహాదారులుగా దేవసూగురు సురేందర్, వాకిటి అంజయ్య, ఉపాధ్యక్షులుగా తిరుపతి ఆంజనేయులు,అశోక్ (ఉట్కూరు), కోశాధికారిగా తిరుపతి వెంకటేష్, కార్యదర్శులుగా గాసం నరసింహ, క్షీరానంద్ (సిద్దు), కార్యవర్గ సభ్యులుగా కార్తీక్, రమేష్, శివ, కృష్ణ జిందప్ప, ప్రదీప్ ,రామకోటి, లింగప్ప, అశోక్ ,సందీప్ లను ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్ష ,ఇతర కమిటీ మెంబర్లను సభ్యులు శాలువా కప్పి సత్కరించారు. ముదిరాజ్ జర్నలిస్టుల ఐక్యతతోపాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నరేందర్, రాము, వెంకట్రాములు, మామిళ్ళ పృథ్వీరాజ్, వాకిటి అశోక్, నవీన్ కుమార్, ప్రవీణ్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

పేస్కేల్ ఇవ్వాలి

గట్టు : ఉపాధి హామీ ఉద్యోగస్తులకు పేస్కేల్ ఇవ్వాలని పలువురు నాయ కులు డిమాండ్ చేశారు. గురువారం మండల ంలోని లింగాపురం గ్రామ పం చాయతీలో కూలీ లతో సంతకాల సేకరణ చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఉపాధి హామీ ఉద్యో గులు గడిచిన గత 18 సంవత్స రాల నుంచి 18 రకాలైన వివిధ శాఖలతో కలిసి పనిచేయడం జరుగుతుందని పేర్కొ న్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 70 మంది శాసనసభ్యుల ద్వారా వీరికి పేస్కెల్ ఇవ్వాలని సిఫారసు లేఖలను ప్రభుత్వానికి సమర్పించడం జరిగినది తెలిపారు. వీరి యొక్క న్యాయమైనటువంటి కోరికను ప్రభుత్వం తీర్చాలని 200 మంది కూలీలతో సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూర్యగౌడ్ ,ఏపీవో ప్రసాద్, టీ ఏ రంగన్న, ఎఫ్ ఏ సుందర్ రాజ్ , కూలీలు పాల్గొన్నారు.

గట్టు ఎస్సైగా నందికర్

గట్టు: నూతన ఎస్సైగా నందికర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై పవన్ కుమార్ బదిలీ కావడంతో నూతన ఎస్సై బాధితులు స్వీకరించారు. ఈయన గద్వాల స్పెషల్ బ్రాంచ్ పనిచేసి గట్టుకు బదిలీ అయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టు మండలాన్ని శాంతి,భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఆధునిక టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి : అడిషనల్ ఎస్పీ



నారాయణపేట టౌన్ : ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ ఆధునిక టెక్నాలజీని సద్వినియోగం చేసుకావాలని, అన్నిరకాల ఆయుధాల పరిజ్ఞానం కలిగి ఉండాలని అన్నారు. గురువారం ఎస్పీఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందికి అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు ఆధ్వర్యంలో జడ్చర్ల డీటీసీ ట్రైనింగ్ సెంటర్ పోలీసులకు గురువారం వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు మాట్లాడుతూ పోలీసుల వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు ఈ ఫైరింగ్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అడిషనల్ ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ రవి బాబు, ఆర్ఐ డేవిడ్ ,విజయ కుమార్, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యత

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
• నడిగడ్డలో మెడికల్ కాలేజీ
• సీఎంకి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు



జోగులాంబ గద్వాల : విద్యా, వైద్య రంగానికి సీఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌కి కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేయడంపట్ల సీఎం కేసీఆర్, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జోగులాంబ గద్వాల జిల్లాకు మెడికల్ కాలేజ్ మంజూరు చేసి నిన్న ఉత్తర్వులను జారీ చేసినట్లు పేర్కొన్నారు. అంతకుముందు గద్వాల పాత బస్టాండు నుంచి కృష్ణవేణి చౌక్, అంబేద్కర్ చౌక్, గుండా పాత బస్టాండ్ వరకు వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల, కళాశాల విద్యార్థులతో కలిసి గద్వాల ఎమ్మెల్యే , అల్లంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహంలు ర్యాలీలో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు చిత్రపటానికి గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు విద్యార్థులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. పాతబస్టాండ్ వద్ద విద్యార్థిని లతో కలిసి తెలంగాణ బతుకమ్మ పాటలకు చిందులేశారు. ప్రధాన రహదారుల గుండా నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు మెడికల్ కాలేజీ మంజూరైన సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తెలంగాణ పాటలకు, సీఎం కేసీఆర్ పాటలకు నృత్యం చేశారు. తెలంగాణ ప్రభు త్వం గద్వాలలో కూడా అన్ని విద్యా వ్యవస్థలో ప్రాధాన్యత కల్పిస్తున్నందుకు.సీఎం కేసీఆర్, కేటీఆర్, మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలకు విద్యార్థులు పత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్ , ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్స్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, సింగల్ విండో చైర్మన్స్,డైరెక్టర్స్,ఆలయ కమిటీ, డైరెక్టర్స్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ , అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు ,కార్యవర్గ సభ్యులు, అన్ని మండలాల పార్టీ యూత్ అధ్యక్షులు, కార్యవర్గం సభ్యులు, ప్రైవేట్, గవర్నమెంట్, పాఠశాలలో కళాశాల ప్రిన్సిపాల్,లెక్చరర్స్ ఉపాధ్యాయులు , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పనులు పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలి

• కలెక్టర్ వల్లూరు క్రాంతి



జోగులాంబ గద్వాల : మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద పాఠశాలలో చేపట్టిన మేజర్, మైనర్ నిర్మాణ పనులు ప్రోగ్రెస్ లోకి తీసుకురావాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం ఐ డీ ఓ సీ కాన్ఫరెన్స్ సమావేశం హాల్‌లో పంచాయతీ రాజ్ ఈ ఈ . డీఈ లు , ఏఈలతో పల్లె దవాఖానలు, మన ఊరు మన బడి కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు మన ఊరు, మనబడి కార్యక్రమం ద్వారా సూచించిన పనులను త్వరిత గతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఊరు - మనబడి కార్యక్రమం కింద జిల్లాలో ఎంపికైన 161 పాఠశాలలకు గాను 11 మాత్రమే ప్రారంభిం చుకున్నామని, మిగతా పాఠశాలలలో , మరుగుదొడ్లు నిర్మాణ పనులు , అదనపు గదులు, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు పెండింగ్ ఉన్నవో అక్కడ మేజర్, మైనర్ రిపేరు పనులు పూర్తి చేయించాలని, పనులు పూర్తి చేయకుండా సమస్యలు ఏమున్నాయని , ఈ పథకం ద్వారా పాఠశాలలలో గదులు, టాయిలెట్లు , వంట గదులు , ప్రహరీ తదితర పనులు పూర్తి చేయాల్సి ఉండగా ఎందుకు జాప్యం జరుగుతున్నదని ప్రశ్నించారు. మండలాల వారీగా సమీక్షించారు. మండలాల్లోని జెడ్పీ హైస్కూల్లో, ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు ,అదనపు గదుల నిర్మాణం పనులు పూర్తి ప్రోగ్రెస్‌లోకి రావాలని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పనులు జరిగినవి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. ఏఈ లు వ్యక్తిగత శ్రద్ధ పెట్టి టెండర్లు పూర్తయి న పాఠశాలలో ప్రహరీలు , మరుగుదొడ్లు తదితర సదుపాయాలు పర్యవేక్షించి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకో వాలన్నారు. జిల్లాలో హెల్త్ సబ్ సెంటర్ల పనులు, మన ఊరు మనబడి కింద చేపట్టిన పనులు జులై చివరి నాటికి పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో చేపట్టిన బస్తీ దవాఖానలు (పీహెచ్సీలు) పనులు ఎంతవరకు వచ్చాయని, అన్ని గ్రామాలలో పీహెచ్సి పనులు ముమ్మరం చేసి ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పల్లె దవాఖానాల పనులు పూర్తిచేసి కలరింగ్ చేసి , ప్రారంభానికి సిద్ధం చేయా లన్నారు. పెండింగ్ లో ఉన్న పనులు, పూర్తి చేసిన పనులకు సంబంధించిన వివరాలు ఎప్పటి కప్పుడు నివేదికలు పంపాలన్నారు. జిల్లాలో చేపట్టిన హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణం పనులు నత్తనడకన నడుస్తున్నాయని, త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ సెంటర్లకు కిటికీలు దర్వాజాలు బిగించి పెయింటింగ్ వేయించాలన్నారు. అడ్మిషన్ శాంక్షన్ను ఫైల్ పెట్టాలని ఆదేశించారు. నిర్మాణ పను లలో అలసత్వం వహించరాదని, స్కూల్ వారిగా పనులు పూర్తి చేసి ఆన్లైన్ రికా ర్డు నమోదు చేయాలన్నారు. జిల్లాలోని పాఠశాలలలో పెండింగ్ పనులను పర్య వేక్షించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్ , జిల్లా విద్యా శాఖధికారి సిరాజుద్దీన్ ,పీఆర్ ఈ ఈ ఆంజనేయులు, డీ ఎంహెచ్ఓ శశికళ , డీఈలు, ఏఈలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలి : కలెక్టర్

నారాయణపేటటౌన్ : అంగన్‌వాడీ కేంద్రాలను ప్రతిరోజూ తనిఖీ చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సీడీపీవోలు, సూపర్‌వైజర్లతో కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. సీడీపీవోలు, సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ కేంద్రాలను ప్రతిరోజూ తనిఖీ చేయాలని కలెక్టర్ అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు సమయపాలన పాటిస్తున్నారా లేదా పర్యవేక్షించాలన్నారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు సంబంధించిన వివరాలను కార్డుల్లో నమోదు చేశారా లేదా పరిశీలించాలన్నారు. సూపర్ వైజర్లు యాప్ లో అంగన్వాడీ టీచర్‌ల అటెండెన్స్ వేయాలన్నారు. యాప్‌లో అంగన్వాడీ టీచర్ లు 100 శాతం వేయడం జరుగుతోంది కానీ అటెండెన్స్ వేసిన తరువాత అంగన్వాడీ సెంటర్ లో ఓ గంట పాటు ఉండి వెళ్తున్నట్టు తన దృష్టి కి వచ్చినట్లు సూపర్వైజర్ లకు తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. రోజు రెండు అంగన్వాడీ సెంటర్‌లను తనిఖీ చేయాలన్నారు. అంగన్వాడీ సెంటర్ లో పిల్లలు ఎక్కువ వచ్చేటట్లు చూడాలన్నారు.తక్కువ అటెండెన్స్ ఉన్న వాటిని గుర్తించి క్రమం తప్పకుండా సూపర్వైజర్, సీడీపీఓలు తనిఖీ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రం లో టెక్ హెూమ్ కు ఇచ్చే, బాలామృతం, గుండ్లు, ఇతర పౌష్టిక ఆహారాన్ని చిన్న పిల్లలకు ఇస్తున్నారా లేదా అన్ని ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలించాలని సూచించారు. చిన్న పిల్ల ఎదుగుదల ను ఏవిధంగా పరిశీలిస్తున్నారనే విషయాన్ని సూపర్వైజర్‌ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సామ్, మ్యాం పిల్లలను గుర్తించి వారి ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలని సీడీపీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లను ఆదేశించారు. ఏనిమియ మాత్రలను గుర్తించిన చిన్న పిల్లలకు ఇవ్వాలన్నారు. ప్రతి బుధవారం 10గంటలకు ప్రజ ప్రతి నిధుల సహకారంతో చిన్న పిల్లల తల్లి దండ్రులతో సమావేశం నిర్వహించాలన్నారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పిల్లలు సెంటర్‌కు వచేవిధంగా చూడాలన్నారు. ప్రథం స్వచంద సంస్థ అంగన్వాడీలలో నిర్వహించే కార్యక్రమాలను తెలుసుకున్నారు. చిన్న పిల్లలా నైపుణ్యానికి కావలసిన కార్యక్రమాలను చేయాలన్నారు. అంగన్వాడీ టీచర్‌లు చేయవలసిన కార్యక్రమం పై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రీ స్కూల్ ఆక్టివిటీస్‌పై ప్రతి సీడీపీఓ, సూపర్వైజర్లకు తెలిసి ఉండాలన్నారు. అనాథ పిల్ల లను గుర్తించి వారి యొక్క స్థితి గతిని పరిశీలించి వారిని కస్తూర్బా పాఠశాలలో చేర్పించాలని సూచించారు. చిల్డ్రన్స్ హెూమ్‌లో ప్రస్తుతం ఎంత మంది ఉన్నారని, వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. చిల్డ్రన్ హెూమ్ లో ఉన్న విద్యార్థులకు పాటశాల కు వెళ్ళడానికి ఇబ్బందిగా ఉందని కలెక్టర్ దృష్టి కి తీసుకువచ్చారు. వాటిని పరిశీలిస్తామని సూచించారు. ముస్కన్, స్మైల్, లో ఇప్పటి వరకు ఎన్ని కేసులు చేయడం జరిగిందని వాటి లో ఎంతమందిని చిన్న పిల్ల లను గుర్తించడం జరిగిందన్న వివరాలను తెలుసుకున్నారు.ఇప్పటివరకు 350 మంది విద్యార్థులను ఇంట్లో ఉండి సెక్టర్ ల వారీగా సమీక్ష నిర్వహించారు. చైల్డ్ మరేజ్ లను అరికట్టాలని, ప్రతి నెల సమీక్ష సమావేశంలో చైల్డ్ మరేజ్‌ల పై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటి వరకు చైల్డ్ మరేజ్‌ల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని వికలాంగులను గుర్తించాలన్నారు. 2000 యాక్ట్ ప్రకారం తమ పిల్లలు తల్లి దండ్రుల పర్యవేక్షణ చేయక పోతే స్థానిక ఆర్డీవో కార్యాలయం లో కేసు నమోదు చేయవచ్చన్నారు.ఈ సమావేశం లో శిశు సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, సీడీపీఓ లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి • బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి



గద్వాలలో..



అయిజలో..



ఉట్కూర్‌లో..

జోగులాంబ గద్వాల : బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్‌నగర్ లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ సంఘ సంస్కర్త , స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని, కార్మిక రక్షణ శాఖ మంత్రిగా, సామాజిక న్యాయం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. బా బు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసా గిం చాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ రాజారెడ్డి జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, శ్రీను, కృష్ణ , దౌలు, మహేష్, కె.టిదొడ్డి మండల అధ్యక్షుడు ఉరుకు ందు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్ నా యుడు, వెంకటేశ్వర్ రెడ్డి, సర్వా రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అయిజ : భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఐజ మున్సిపాలిటీ లోని ఎస్సీ కాలనీ నందుగల జగ్జీవన్ రామ్ విగ్రహానికి రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పూల మాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆశయాలను కొనసాగిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ వైస్ చైర్మన్ కౌన్సిలర్ అయిన గిత్తల దేవరాజు, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గాల్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి , డీసీసీ స్కూప్ పర్సన్ మైనర్ బాబు, డీసీసీ జనరల్ సెక్రెటరీలు సాంబశివుడు, హనుమన్న , మహిళా జిల్లా నాయకురాలు సులోచనమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉత్తనూరుజయన్న, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్, నాయకులు బసవరాజు ,దేవేందర్, శంకర్ గౌడ్ ,పాండురంగరాజు ,రవీందర్ ఉత్తనూర్ రాముడు, సీ.మధులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ దగ్గర బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొక్కు శంకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా నాయకులు కొండన్ గోపాల్ , అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు కొక్కు నరసింహ , బక్కి తిమ్మప్ప ,కొక్కు మల్లేష్ , కలుగుడ్డి శంకర్, బక్కి అజయ్ కుమార్ , దుంప రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తే జరిమానా

• మున్సిపల్ కమిషనర్ శశిధర్



కోస్గి : వ్యాపార సముదాయాలలో 120 మైక్రాన్ కన్నా తక్కువ మందం ప్లాస్టిక్ వస్తువులు వాడితే జరిమానా తప్పదని మున్సిపల్ కమిషనర్ శశిధర్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని వ్యాపార సముదాయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ వారి ఆదేశాల మేరకు.. 120 మైక్రాన్స్ కన్నా తక్కువ మందం గల ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులు, ఒక్క సారి వాడి పార వేసే ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు విక్రయించరాదని అన్నారు. ఫుట్ వేర్, కిరాణా షాపు, బట్టల దుకాణం, జనరల్ స్టోర్స్, బేకరీలు, చికెన్ సెంటర్ లను తనిఖీ చేశారు. 120 మైక్రాన్స్ కన్నా తక్కువ మందం గల ప్లాస్టిక్ కవర్లు అమ్మే యజమానులకు రూ.12000/- జరిమానా విధించారు. ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులు మరియు ఒక్క సారి వాడి పారవేసే ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు అమ్మిన, వాడిన నిల్వ చేసిన, దిగుమతి చేసుకున్న పంపిణీ చేసిన రూ.1,000/- నుంచి రూ. 25,000/- వరకు జరిమానాతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు మేలు



కోస్గి : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు ఎంతగానో మేలు జరిగిందని టీపీసీసీ సభ్యులు వార్ల విజయకుమార్, మండల పార్టీ అధ్యక్షులు రఘువర్ధన్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు బెజ్జు రాములు అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో10,12 వార్డులలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యం అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు, 18 సంవత్సరాలు నిండిన విద్యార్థినిలకు స్కూటీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఐదు లక్షల వరకు ఉచిత చికిత్స, చేయూత పథకంతో నాల్గువేల పింఛన్ అందిస్తున్నదని, 500 రూపాయలకే సిలిండరు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సొంతింటి జాగా కలిగిన పేదలకు ఇల్లు కట్టుకో వడానికి ఐదు లక్షల రుణ సహాయం తదితర పథకాలు ప్రజలను ఎంతగానో ఆ కొట్టుకుంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారపు రమేష్, మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు తుడుం శ్రీనివాస్, మండల యువజన అధ్యక్షులు గిరి ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ యువజన అధ్యక్షులు టెంటు నరసింహ, నాగులపల్లి నరేందర్, కౌన్సిలర్లు గోవర్ధన్ రెడ్డి, భాను నాయక్, ఇద్రీస్, సలీం, ఫెరోజ్, విద్యాసాగర్, బాల్రాజ్, నాగులపల్లి శ్రీనివాస్, ఆసిఫ్, ఇంతియాజ్, రాము, తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50వేల విరాళం

గట్టు : మండలంలోని చాగదోన గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బసవన్న గుడి నిర్మాణానికి రూ.50వేలు గట్టు జెడ్పీటీసీ బసు షాపుల హనుమంతు నాయుడు గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాసు హనుమంతు నాయుడు, గురుగువీరేష్, భీమన్న, సుంకన్న, నాగన్న, మునిస్వామి, కరెన్న, కరుణాకర్, వెంకటేష్, బాసు గోపాల్,రాజు, వెంకటేష్,రాజా గోపాల్, రాముడు చాగదోన గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ పాత భవనం కూల్చివేత

ఊట్కూర్ : మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామంలోని పాత గ్రామ పంచా యతీ భవనాన్ని కూల్చే పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.20 లక్షలు మంజూరు చేసిందని, వాటి నిర్మాణం పనుల కోసం పాత భవనాన్ని కూల్చివేసి పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాళప్ప, సర్పంచ్ సుమంగళ , బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సురేష్ పాల్గొన్నారు.

సుందరంగా తీర్చిదిద్దుకుందాం

• మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమవెంకటేష్

అలంపూర్ : అలంపూర్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకుందామని మున్సిపల్ చైర్పర్సన్ మనోరమవెంకటేష్ అన్నారు. గురువారం అలంపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ అధ్యక్షతన, కమిషనర్ నిత్యానంద్ సమక్షంలో మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ మంజూరు చేసిన 25 కోట్లతో పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం వచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వరద బాధితుల ప్లాట్ల పంపిణీకీ చదును చేయుటకు 43 ఎకరాల స్థలాన్ని అభివృద్ధి చేయుట, పట్టణంలోని అన్నీ వార్డులలో మిగిలిన సీసీ రోడ్లు, డ్రెయిన్ లు వేయుటకు తీర్మానాలు చేశారు. పారిశుద్ధం, తాగునీరు, విద్యుద్దీపాలు తదితర సౌకర్యాలు కల్పించు టకు ప్రధాన్యత ఇవ్వాలని తీర్మానించారు. హరితాహారంలో మొక్కల పెంపకమునకు బడ్జట్ కేటాయించారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, ఏఇ మేఘనాథ్, కౌన్సిలర్లు పుష్పలత, జయలక్ష్మీ , ఇంతియాజ్, లక్ష్మీదేవమ్మ, సుస్మా, సభినాబీ, సరోజమ్మ , సుదర్శన్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు అల్లభకాస్, బతుకయ్య, ఖలేదాబేగమ్, నాగలక్ష్మమ్మ , మిషన్ భగీరథ ఇంజనీరు రాజశేఖర్, విద్యుత్ ఏఇ శరత్ తదితరులు పాల్గొన్నారు.



ఎలక్ట్రాన్ మీడియా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - అచ్చంపేట

నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మీసాల సుధాకర్ మహా న్యూస్, ఉపాధ్యక్షులు గా వెంకటేష్ 10టీవీ, తాహెర్ ఎన్ టీవీ, ప్రధాన కార్యదర్శిగా రవీందర్ గౌడ్ హెచ్ఎంటీవీ, సహాయ కార్యదర్శిగా శ్రీని వాసులు 6 టీవీ, కోశాధికారిగా రాఘవేందర్ ఐ న్యూస్, ప్రచార కార్యదర్శిగా సాదిక్ సివిఆర్ న్యూస్, రవి ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, గౌరవ సలహాదారులుగా చారగొండ బాలకృష్ణ, దూమర్ల భాస్కర్, గౌరవ అధ్యక్షులుగా నేనావత్ రాములు ప్రైమ్ నైన్ న్యూస్, ఎండి జాంగిర్ సాక్షి టీవీ, రాములు జర్నలిస్టు టుడే, గౌరవ సభ్యులుగా పవన్ కుమార్, మన్నా న్,తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని యాచకురాలు మృతి

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండు మలుపు దగ్గర ఉదయం 11 గంటలకు ఆర్టీసీ బస్సు ఢీకొని యాచకురాలు సంఘటన స్థలంలో మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే బస్టాండ్ లో యాచించి జీవనం సాగిస్తున్న మహిళ రోడ్డు దాటుతుండగా నిర్లక్ష్యంగా బస్సు నడిపి దాచకురాలు తలపై నుంచి బస్సు ముందు చక్రం వెళ్లడంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని యాచకురాలు మృతదేహాన్ని జర్నల్ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు

ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత కందనూలు నిరంజన్



నవ తెలంగాణ- కందనూలు

వికలాంగులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి సహాయ సహకారాలు అందించినందుకు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కందనూలు నిరంజన్ కు "ఎక్సలెన్స్ అవార్డు - 2023" రావడం అభినందనీయమని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా నాగర్ కర్నూల్ టౌన్ ప్రెసిడెంట్ భీమ్ సాగర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి హైదరాబాద్ వారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులకు సేవ పలు సహాయ సహకారాలు అందిస్తున్న వారిపై సర్వే నిర్వహించి హైదరాబాద్ రవీంద్రభారతిలో అవార్డు అందజేసి ఘనంగా సన్మానించారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో గత పది సంవత్సరాల నుంచి వికలాంగులకు ఎన్నో సహాయ, సేవా కార్యక్రమం నిర్వహించి వికలాంగుల అభ్యున్నతి కృషి చేస్తున్నారని అన్నారు ఇలాంటి వ్యక్తులకు అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బాలపీరు, కాశన్న , శ్రీలక్ష్మి, మంగమ్మ, నాగరాజు, చెన్నమ్మ, నిరంజన్ సాగర్, అంజనమ్మ, పాల్గొన్నారు

బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవ తెలంగాణ - కొల్లాపూర్ రూరల్

ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు. బిఆర్ఎస్ పార్టీలో జోరు అందుకున్న చేరికలు..కొల్లాపూర్ లో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు. సిఎం.కేసీఆర్ మంత్రి కెటిఆర్ గార్ల ఆధ్వర్యంలో కొల్లాపూర్ కోటపై గులాబీ జెండా ఎగురవేస్తం. కొల్లాపూర్ మండలం బొడబండ తండా మాజీ మంత్రి వర్గానికి చెందిన 30 మంది నేడు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్‌లి పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గారు వారికి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. బిఆర్ఎస్ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడు కుంటామని ఎమ్మెల్యే అన్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వ పథకాలు, సంక్షేమం,అభివృద్ధి చూసి తట్టుకోలేక, అధికార పార్టీపై అసత్య ప్రచారాలు స్వార్థ రాజకీయులు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. అందరం కలిసికట్టుగా బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేయాలని,కొల్లాపూర్ ప్రాంత అభివృద్దే మన అందరి ధ్యేయం అని, అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. గౌరవ సిఎం.కేసీఆర్ గారు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గారి సహకారంతో భవిష్యత్తులో కొల్లాపూర్ నియోజకవర్గంను అభివృద్దిలో మరింత ముందుకు తీసుకుపోదమని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారితో పాటు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

జిల్లాలో శుక్రవారం పొడి- దినం (డ్రై డే) కార్యక్రమాలు నిర్వహించాలి..

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే సుధాకర్ లాల్.

నవతెలంగాణ- కందనూలు

సీజనల్, వర్షాకాలం లో ప్రభలే వ్యాధులు నివారణకు రాష్ట్ర ఆరోగ్య శాఖ ఆదేశానుసారం నాగర్ కర్నూల్ జిల్లాలో వైద్య ఆరోగ్య క్షేత్రస్థాయి సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు ప్రతి శుక్రవారం- పోడి దినం (డ్రై డే) కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించి,నివేదికలు సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.సుధాకర్ లాల్ సూచించారు.ప్రస్తుత వర్షాకాలంలో సోకే దోమకాటు వ్యాధులు మలేరియా, డెంగ్యూ ,చికున్ గునియా, కలుషిత నీటి వల్ల సోకే జ్వరాలు టైఫాయిడ్, కామెర్లు, నివారణకు క్షేత్రస్థాయిలోని ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు సంయుక్తంగా డ్రైడే కార్యక్రమాన్ని ఇంటింటా నిర్వహించి, దోమకాటు,కలుషిత నీటి వల్ల ప్రభలే వ్యాధులు వ్యాధులను నివారించాలని,ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన సూచించారు.పొడి దినం కార్యక్రమంలో దోమల గుడ్లు,లార్వా,ప్యూపా నివారణలో భాగంగా టేమిఫస్ ను ఉపయోగించి, లార్వా స్థాయిలోనే దోమల నియంత్రణ చేయాలని కోరారు. దోమకాటు వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, బోదకాలు, మెదడు వాపు రోగాలపై ఇంటింటా ఆరోగ్య సిబ్బంది తిరుగుతూ, వ్యాధులపై ప్రజా ఆరోగ్యాన్ని అవగాహన కల్పించాలని సూచించారు.ఓ.అర్,ఎస్. తయారీ విధానాన్ని అవగాహన కల్పించాలన్నారు. ప్రజా ఆరోగ్య కార్యక్రమాల పట్ల ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదనీ అన్నారు. పొడి దినం కార్యక్రమాన్ని ఆరోగ్య పర్యవేక్షకులు, సబ్ యూనిట్ ఆఫీసర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పర్యవేక్షించాలని సూచించారు.

నాగర్ కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గం కోఆర్డినేటర్ గా దత్తాత్రేయ.

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రానికి చెందిన నందమూరి దత్తాత్రేయకు

ఏఐసీసీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ శ్రీ రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో ,శ్రీ. కొప్పుల రాజు ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా దేశ వ్యాప్తంగా తీసుకున్నా ఎల్ డి ఎం లీడర్షిప్ డౌలోప్మెంట్ మిషన్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని నాగర్ కర్నూల్ అసెంబ్లీ కో ఆర్డినేటర్ గా గురువారం నియమించినందుకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ,టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ డా.మల్లురవి గారికి ధన్యవాదాలు. నందమూని దత్తాత్రే ఎల్ డి ఎంకో ఆర్డినేటర్ నాగర్ కర్నూల్ నియోజకవర్గం.

జీతాల్లేక, ఆటో రినీవల్ రాక

- అతిథులు బతికేదెట్లా??
- అతిథులు" ఏం పాపం చేశారు.
- పట్టించుకొని పాలకులు

నవతెలంగాణ - కందనూలు

వాళ్ళకి కుటుంబాలున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 9 ఏండ్లుగా విద్యను బోధిస్తున్న1658 మంది "అతిథి అధ్యాపకుల" ఆర్తనాదాలివి. 2023 అకాడమిక్ ఇయర్ ముగిసిన 6 నెలల జీతం లేదు,2024 అకాడమిక్ ఇయర్ ప్రారంభమై నెల రోజులైన "ఆటో రినివల్" ఇంకా రాలేదు. జీతాలు రాక , రినివల్ లేక "గెస్టుల జీవితాలు" దుర్భరమౌతున్నాయి. కుటుంబ భారంతో బాధపడుతున్నారు. ఆత్మహత్య లతోటి అల్లాడుతున్నారు. గతంలో నలుగురు గెస్టు లెక్చరర్స్ ఆత్మహత్యలతో అసువులు బాసారు.ఇద్దరు గెస్టు లెక్చరర్స్ ఆత్మహత్య యత్నాలతో బతికి బయటపడ్డారు.405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1658 మంది అతిథి అధ్యాపకులు లేకుండానే ఇంటర్ తరగతులా.....? గెస్టు లెక్చరర్స్ లేక వెనుదిరిగి పోతున్న విద్యార్థులు ఊర్లోకి వచ్చి అడ్మిషన్లు చేయించిన గెస్టు లెక్చరర్స్ కనిపించడం లేదని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు? టైంపాస్‌క్లాసులొద్దు సబ్జెక్టు కావాలంటున్న విద్యార్థులు.



విద్యార్థులకు సమాధానం చెప్పలేక సతమతమవుతున్న జిల్లా నాగర్‌కర్నూల్ జిల్లా మరియు ప్రిన్సిపాల్స్ గెస్ట్ లెక్చరర్స్ లేక తగ్గిన అడ్మిషన్లు గతంలో ఈపాటికి లక్ష దాటితే ఇప్పుడు అందులో సగం అడ్మిషన్లు కాలేదు. పరేషాన్ లో ఇంటర్ బోర్డు అధికారులు పేద విద్యార్థులతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందా?బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు తీవ్ర అన్యాయం కాదా? 1658 మంది గెస్టు లెక్చరర్స్ ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మేధావులు,సామాజిక విద్యావంతులు డిమాండ్ చేస్తున్నారు. కేసీఆర్ అసెంబ్లీలో గెస్టు లెక్చరర్స్ జీతాల బాధ గురించి చెప్పిన కూడా ఇంటర్ బోర్డు అధికారులు పట్టించుకోవడం లేదంటే...అర్థం ఏంటి ?సియం కేసీఆర్ కు చెడ్డపేరు తెచ్చేలా అధికారులు కుట్ర చేస్తున్నారా ? అదే నిజమంటున్నారు మేధావులు. రాష్ట్రంలో405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ని 1658 మంది గెస్టు లెక్చరర్స్ ని విధుల్లోకి తీసుకోకుండా విద్యాబోధనకు సిద్ధపడటం తప్పని సామాజిక వేత్తలు, విద్యావంతులు తీవ్ర అభ్యంతరాన్ని , ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి గారి నియోజకవర్గ లోని "గజ్వెల్ మహిళ జూనియర్ కళాశాల"లో 15 మంది అధ్యాపకులో 11 మంది అతిథి అధ్యాపకులు ఉన్నారు. మారుమూల ఆదివాసీ గిరిజన ప్రాంత జిల్లాలైన ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం ,నిజామాబాద్, ఉమ్మడి పాలమూరు జిల్లాలో మారుమూల లిఅచ్చంపేట, కోడేరు ,కొల్లాపూర్, కొండనాగుల, అమ్రాబాద్ జూనియర్ కాలేజీలో గెస్టు లెక్చరర్స్ తోనే నడుస్తున్నాయి.రాష్ట్రంలో సగటున ప్రతి కళాశాలలో 5 కు మించి అతిథి అధ్యాపకులు ఉన్నారనిలి, కొన్ని కళాశాలలో కేవలం అతిథి అధ్యాపకులతో మాత్రమే విద్యాబోధన జరుగుతున్న నేపథ్యంలో ఇంటర్ విద్యాశాఖ భౌతిక తరగతులను ఎలా నిర్వహిస్తుందని ప్రశ్నిస్తున్నారు? ఒకవేళ మొండికేసి క్లాసులు నిర్వహించిన విద్యార్థులకు న్యాయం జరగడం లేదన్నది అందరికీ తెలిసిందే.



గెస్టు లెక్చరర్లకు ఆటో రినివల్ చేసి పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి.

ఈ నిర్ణయం ద్వారా ఇంటర్ విద్యాశాఖ, రాష్ట్ర ప్రభుత్వానికి జూనియర్ కళాశాలలో చదువుతున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పట్ల, విద్య ప్రమాణాల పట్ల కపట ప్రేమ ఉందని అర్థమవుతుందంటున్నారు. గత 9 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న 1658 అతిథి అధ్యాపకుల్ని కొనసాగిస్తూ తక్షణమే ఆటో రినివల్ ఉత్తర్వులు జారీచేసి పేద విద్యార్థులకు సమర్థవంతంగా విద్యను అందించే విధంగా న్యాయం జరిగేలా చేయాలన్నారు. అదేవిధంగా 6 నెలల పెండింగ్ వేతనాల గురించి సాక్షాత్తు సియం కేసీఆర్ అసెంబ్లీలో విపులంగా చెప్పిన గెస్టు లెక్చరర్స్ కు జీతాలు విడుదల చేయడం లేదని ఇలాంటి వ్యవహారాలు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉందని కావున ఇంటర్ బోర్డు అధికారులు గెస్టు లెక్చరర్లకు ఆటో రినివల్ చేసి పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సామాజిక విద్యావేత్తలు,మేధావులు విజ్ఞప్తి చేస్తున్నారు.



కావాలి కృష్ణ.. గెస్టు లెక్చరర్స్ సంఘం నాయకులు

అధికారులు-ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాలాభివృద్ధికి కృషి చేయాలి

- ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయము హాలులో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. గత మూడు నెలలుగా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి గురించి అధికారులు సభ దృష్టికి తెచ్చారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలో దాదాపుగా 1000 ఎకరాల్లో మొక్కజొన్న పంటను, 500 ఎకరాల్లో ప్రతి పంటను వేశారని రైతులు మొక్కజొన్న పంటపై రైతులు ఎక్కువ మక్కువ చూపుతున్నారని ఆయన అన్నారు. అనంతరం పశువైద్యాధికారి డాక్టర్ మధు మాట్లాడుతూ కురువ, గొర్ల కులాలకు చెందిన వారికి రెండో విడత గొర్రెల పంపిణీకి రంగం సిద్ధం అయిందని కానీ గురవ, గొల్ల కులస్తులు మక్కువ చూపడం లేదని దరఖాస్తులు కూడా నిదానంగా వస్తున్నాయని డీడీలు కట్టడం లో వెనుక పడుతున్నారని డీడీలు కట్టిన వారికి మళ్లీ డబ్బులు వస్తాయో లేదో అనే అనుమానంతో కట్టడం లేదు అనే విషయం తెలువదని గతంలో లాగే కురువ ,గొల్లల గొర్రెల పంపిణీలో జాబితాను తయారు చేయడం జరుగుతుందని ఉత్సాహం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. డీడీలు కట్టిన వారికి గొర్రెల పంపిణీ చేయడానికి అవకాశం ఉంటుందని ఆయన సూచించారు. గతంలో లాగా ముందుగా గ్రామాలను ఎంపిక చేసి వారి జాబితాను తయారు చేయాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పశువైద్యాధికారికి సూచించారు. మండల ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మండల ఆరోగ్య కేంద్రంలో గతంలో ఓపి 30 శాతం ఉంటే



ఇప్పుడు 80 శాతం వరకు పెరిగిందని అలాగే డెలివరీ శాతం కూడా జరిగిందని వానాకాలం వస్తున్న దృశ్య ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి గ్రామంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు ఏలాంటి అసౌకర్యంగా ఉన్న వెంటనే ఆసుపత్రికి తెలియజేస్తే గ్రామానికి వెళ్లి చికిత్స చేయడానికి సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, ముఖ్యంగా గ్రామాలలో నీటి నిలువను ఉంచరాదని నీటి నిలువ ఉన్నచోట దోమలు గుడ్లు పెట్టి అవి పెరిగి పెద్దవై డెంగి ,మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాలను ఉధృతం చేసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూడాలని ప్రజా ప్రతినిధులను సహకరించాలని ఆయన కోరారు. మండల విద్యాశాఖ అధికారి చంద్రుడు మాట్లాడుతూ పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీత70 శాతం వరకు పూర్తి చేయడం జరిగిందని ,బడి బయటి పిల్లలను బడికి పంపించడంలో ప్రజాప్రతినిధుల సహకారం ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దీపికా లక్ష్మణరావు, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో కృష్ణయ్య, ఏపీవో మంజుల, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసులు యాదవ్, ఎంపీటీసీలు రామచంద్రయ్య, రవికుమార్ ,శశికళ శివశంకర్, బెట్టరి రేణుక నాగరాజు, ప్రతాప్ రెడ్డి ,ఆంజనేయులు, సర్పంచులు చిన్నయ్య, సత్యం శ్రీనివాస్ రెడ్డి, పుట్ట కృష్ణవేణి ,గట్టయ్య ,విష్ణువర్ధన్ రెడ్డి, పెద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,రాధా బాలస్వామి ,ఆర్టీసీ కంట్రోలర్ కాజా పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ -వంగూరు

వంగూరు మండలంలోని తిప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నూకం తిరుపతయ్య (45) పాముకాటుతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. అది తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి , మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ప్రభుత్వపరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మరియు అదే గ్రామానికి చెందిన సర్పంచి భర్త వెంకటేశ్వరరావు 10వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబాన్ని సీపీఐ(ఎం) నాయకుల పరామర్శ

నవ తెలంగాణ -వంగూరు

వంగూరు మండలం పరిధిలోని తిప్పారెడ్డిపల్లి గ్రామంలో గురువారం ఉదయం పాము కాటుతో మరణించిన నూకం తిరుపతయ్య మృతి (45) చెందడంతో అది తెలుసుకున్న సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని ఆ పార్టీ వంగూరు మండలం కార్యదర్శి బండపల్లి బాలస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతా ఆంజనేయులు గురువారం అన్నారు.తిరుపతయ్య పార్థివదేహాన్ని దర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ గట్టి సానుభూతిపరుడిని కోల్పోయిందని అన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ



నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూలు మండలం యూ.పి.యస్ పెద్దాపూర్ పాఠశాల లో 1వ తరగతి విద్యార్థుల కు గ్రామ పెద్దలు, క్లాస్ మెట్ క్లబ్ ప్రతినిధి చిదిరె బాలరాజు పేద విద్యార్థులకు తన కోడలు మౌనిక పుట్టినరోజు సందర్భంగా క్లాస్ మెట్ క్లబ్ తరుపున స్కూల్ బ్యాగులు బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కరుణాకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్ గౌడ్ , ఉపాధ్యాయులు కొంగరి జానయ్య, విజయ్ కుమార్ పాల్గొన్నారు.క్లాస్ మెట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాస రాఘవేందర్ విద్యార్థుల చదువు కు సహకరించిన దాతను వారి సేవలు మరువ రానివాని కొనియాడారు.

ఆకుకూరలు, కూరగాయలతో సంపూర్ణ ఆరోగ్యం

- కృషిజ్ఞాన కేంద్రం పోషక ఆహార శాస్త్రవేత్త దాక్టర్ జోష్న,

నవ తెలంగాణ - పదర

మండల పరిధిలోని చిట్లంకుంట గ్రామంలో గురువారం నాడు కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివాసి చెంచు గిరిజనులకు పెరటి తోటలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, ఈ శిక్షణ కార్యక్రమానికి కృషిజ్ఞాన కేంద్రం పోషక పోషకాహార శాస్త్రవేత్త డాక్టర్ జోష్న ముఖ్యఅతిథిగా హాజరైనారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోచకాహార లోపం వల్లనే ముఖ్యంగా మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని వ్యాధులన్నీటి కారణం పోషకాహార లోకమేనని ఆమె అన్నారు. వారానికి రెండుసార్లు అయినా పాలకూర, తోటకూర, గోంగూర, బచ్చల కూర, కూరగాయలు, బెండ, చిక్కుడు, బీన్స్ ఆకుకూరలు తినాలని వీటిలో క్యాల్షియం, ఐరన్, పొటాషియం, అధికంగా ఉంటాయన్నారు. ఇవి శరీరానికి ఎంతో శక్తినిస్తాయని ఆమె సూచించారు.



వీటన్నిటిని అధికమించాలంటే ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్ళ ముందు పెరటి తోట సాగు చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటమ్మ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భగత్, కోఆర్డినేటర్లు సురేష్ గౌడ్, ఇస్మాయిల్, అంజయ్య, తిరుపతి, పె ద్దులు, లక్ష్మయ్య, అనిత అంగన్వాడి టీచర్ మంగమ్మ, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

గోవా మద్యం స్వాధీనం



నవతెలంగాణ- కృష్ణ

గోవా నుండి హైదరాబాదుకు అక్రమంగా తరలిస్తున్న గోవా మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం కృష్ణ మండలం రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద తెల్లవారుజామున స్టేట్ టాస్క్ ఫోర్స్ ఏ టీమ్, ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా కర్ణాటక రాష్ట్రం నుండి హైదరాబాద్ కు తరలిస్తున్న కారును తనిఖీ చేయగా అందులో 14 గోవా మద్యం బాటిలను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు, అరవింద్ సాయి అనే వ్యక్తినీ అరెస్ట్ చేసి మద్యం మరియూ కారును సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ జే వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ దాడిలో ఎస్టిఎఫ్ ఎస్సై బి వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ సిబ్బంది మల్లన గౌడ, సయ్యద్ బాషా, యాదగిరి, అశ్విన్, మహేష్, రజనీకాంత్ ఉన్నారు.

రైతులు రసీదు తప్పనిసరిగా పొందాలి

నవ తెలంగాణ తాడూర్

కొన్న విత్తనాలకు రసీదులు పొందాలి మండల వ్యవసాయ అధికారి రమేష్ గురువారం బలాన్ పల్లి గ్రామంలో మణికంఠ ట్రేడర్స్ తనకి నిర్వహించి రెండు విత్తనాల నమూనాలు సేకరించడం జరిగింది. ప్రతి ఒక్క రైతుకి రసీదు తప్పనిసరిగా ఇవ్వాల్సిందిగా విత్తన విక్రియదారికి సూచించడం జరిగింది. అలాగే రైతులను కూడా తప్పనిసరిగా రసీదు తీసుకొని తమ దగ్గర భద్రపరచుకోవాలని సూచనలు చేశారు. అలాగే నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని సూచించారు.

జీవో నెంబర్ 51 ని సవరించాలి

- న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె బాట

నవతెలంగాణ- కొల్లాపూర్

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ అన్నారు. గురువారం కొల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం దగ్గర తెలంగాణ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేపసీ ఆధ్వర్యంలో సమ్మె చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం మల్లేష్ కార్మికులు రాఘవేందర్, బాలస్వామి, మహబూబ్, పరమేష్, ఆశన్న, వెంకటేష్, బాలరాజు, చంద్రమ్మ, సైదమ్మ, దేవేంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు



పదరలో..





పెద్దకొత్తపల్లిలో..





అచ్చంపేటలో..



కృష్ణాలో..



తెలకపల్లిలో..